18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

సోమవారం 13 జనవరి 2025 పేజీలు : 14

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



కోట్‌పల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 12)ః సూర్య దినపత్రిక వికారాబాద్ జిల్లా నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, కోట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ వి.సత్యనారాయణ, టిపిసిసి సోషల్ మీడియా సెక్రటరీ చామల రఘుపతి రెడ్డి, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్బర్, మమ్మద్ చాంద్ పాషా, జిన్నారం గ్రామ పార్టీ అధ్యక్షులు బి నర్సింలు, సూర్య కోట్ పల్లి రిపోర్టర్ కృష్ణ తదితరులు ఉన్నారు.

## కళ తప్పిన సంక్రాంతి

- ఇంటి ముందు పడని రంగు రంగుల ముగ్గులు
- గొబ్బెమ్మల గల గలలేవీ
- గంగిరెద్దుల విన్యాసాలకు కరువు
- సంస్కృతిని మరిచిన గ్రామాలు, పట్టణాలు
- గ్రామీణ ప్రాంతాల్లోనూ ఆదరణ కరువవుతున్న ఆచార వ్యవహారాలు
- తెలంగాణ తెలుగు రాష్ట్రంలో క్రమేపీ తగ్గిపోతున్న సంబంధ బాంధవ్యాలు
- ప్రస్తుత పెద్దతరం కనుమరుగైతే.. ప్రాచీన సంస్కృతి పుస్తకాలకే పరిమితం



3 లో

ఒకప్పుడు సంక్రాంతి పండుగ వస్తుందంటేనే పల్లెలు ధాన్యపు రాశులతో కళకళలాడేవి. గొబ్బెమ్మలతో.. రంగవల్లులు వెలిగిపోయేవి. డూడూ బసవన్నలు అలరించే విన్యాసాలతో వీధులు పులకరించేవి. కోడి పందేల జోరు... యువతలో హుషారు... ఇవన్నీ క్రమేపీ తెరమరుగవుతున్నాయి. కాలం మారడంతో వృత్తులు కూడా మారిపోతున్నాయి. కనీస ఉపాధి కూడా కరువవుతుండడంతో పాత వృత్తులకు చాలా మంది స్వస్తి చెప్పేశారు. ఆధునిక చదువులకు ప్రాధాన్యత పెరిగి పలువురు పల్లెలు వదిలి పట్టణాలకు వలస వస్తుండడంతో తెలుగింటి సాంప్రదాయాలకు మూలమైన పల్లెలు క్రమేపీ తమ సంస్కృతీ వారసత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంకొన్ని రోజులు పోతే మన ఆచార వ్యవహారాల గురించి పుస్తకాల్లో చదువుకోవాల్సిందేనని భాషా సంస్కృతి అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 12)**

## త్వరలోనే లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణ

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 12) : రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు సంబందించి భూసేకరణకు చర్యలు చేపటబోతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టణంలోని బైపాస్ రోడ్‌లో గల కేశంపేట చౌరస్తాలో ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనకు వెలుతున్న ఉపముక్యమంత్రితో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపి మల్లురవికి ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పూలబుకే ఇచ్చి సత్కరించారు. ఈ సందర్బంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందన్నారు. ప్రాజెక్టుకు అవసరమయ్యే భూమిని సేకరించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా లక్ష్మీదేవిపల్లిని సందర్శించి ప్రాజెక్టు నిర్మించి తీరుతామని తాను కూడా హామీ ఇచ్చినట్లు ఈ సందర్బంగా గుర్తుచేశారు. భూసేకరణ ప్రణాళిక తరువాత ఒక్కోక్కటిగా పనులు ప్రారంభమవుతాయని అన్నారు. అనంతరం గురుకులాల ప్రవేశాలకు సంబందించిన పోస్టర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మార్కెట్‌యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభానికి మోక్షం ఎన్నటికో..!

- మార్కెట్‌యార్డ్ ఆవరణను అనుసరించి 8 దుకాణాల నిర్మాణం పూర్తయినా.. కాంట్రాక్టర్‌కు పూర్తిస్థాయిలో బిల్లులు అందక నిరూపయోగంగా మారిన వైనం
- అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారిన షాపింగ్ కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తెచ్చేలా ఎమ్మెల్యే కసిరెడ్డి, ఏఎమ్‌సి నూతన పాలకవర్గం చరవచూపాలంటున్న స్థానికులు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 12): ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌యార్డ్ ఆవరణను అనుసరించి 8 షాపుల నిర్మాణానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం 65 లక్షల రూపాయల నిధులను మార్కెటింగ్ శాఖ ద్వారా మంజూరు చేసింది.

మిగతా 2లో

## స్వామి వివేకానంద యువతకు ఆదర్శం

### -చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 12) ః స్వామి వివేకానంద యువతకు ఆదర్శమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. స్వామి వివేకానంద 162 జయంతి సందర్భంగా చేవెళ్లలోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద చూపించిన మార్గంలో పయాణించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచెప్పిన మహానీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. వివేకానంద స్పూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. మేథాస్సుకు మారుపేరు స్వామి వివేకానంద అని, మందలో ఒక్కడు కాదు వందలో ఒక్కడిగా ఉండాలని ఆనాడే స్వామి వివేకానంద తెలిపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతదేశంలో యువత ఉక్కు ఖండరాలతో ఉండాలని స్వామి వివేకానంద కోరిక అని అన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పడాల రాములు, మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, సోసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్‌గౌడ్, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, కృష్ణారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు కాసుల రాముగౌడ్, దయాకర్ తదితరులు ఉన్నారు.

## గ్రామ వార్డు సభల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు...

- అధికారులకు కలెక్టర్ ప్రతీక్ జైన్ దిశానిర్దేశం
- అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించిన కలెక్టర్



జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(జనవరి 12)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబందించి ఈ నెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదివారం క్యాంప్ కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి రూ .12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు.

మిగతా 3లో

# పార్టీ బలోపేతం కోసం కృషి చేద్దాం... స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం



**బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో యువనాయకులు వై. మురళీకృష్ణ యాదవ్**

జిల్లెడ్ చౌదరిగూడెం,జనవరి 12, (మేజర్ న్యూస్):గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలనీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లేడు చౌదరిగూడ మండలంలోని ఎదిర గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ హాఫిజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎవరు కూడా అధైర్యాపడకుండా ఉండాలని అన్నారు. కెసిఆర్ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలనీ సూచించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూ ప్రజల పక్షాన నిలుస్తూ, ఎప్పటికప్పుడు ప్రభుత్వ పనితీరును ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా



ఉంటుందని రానున్న స్థానిక సంస్థల్లో మన పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందేల కృషి చేయాలని కోరారు. అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడవలసిన అవసరం లేదని, రాజకీయాలలో గెలుపు, ఓటములు సహజమైన విషయాన్ని ప్రతి కార్యకర్త గ్రహించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతంలో చౌదర్ గూడ మండల నాయకులు, కార్యకర్తల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయి ఏడాది గడుస్తున్నా కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గలేదని, పార్టీకి అండగా నిలవడం చాలా సంతోషకరమని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంకాయల నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు హాఫీజ్, నాయకులు బంగారు రాములు, సత్య ప్రమోద్, మీదిగడ్డ బాబురావు, పడకంటి వెంకటేష్, కొండి యాదయ్య, జబ్బార్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాల బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్కెట్‌యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభానికి మోక్షం ఎన్నటికో..!





***మొదటిపేజీ తరువాయి...***

కాగా 2023 ఆగస్టు 18న అప్పటి వ్యవ సాయ శాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మా ణాలకు భూమి పూజ చేసి పనులు ప్రారం భించగా అప్పటి మార్కెట్‌కమిటి చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డిలు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పర్యవేక్షించి పూర్తిచేయించారు. అయితే సదరు నిర్మాణ కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం నుండి నేటికి పూర్తిస్థాయిలో బిల్లులు అందకపోవడంతో దుకాణసముదాయాన్ని మార్కెట్ కమిటికి అప్పగించలేదు. మార్కెట్‌యార్డ్ ముఖద్వారం పక్కనే ఇటువైపు మూడు, అటువైపు మూడు దుకాణాలతో పాటు కొంత దూరంలో రెండు షాపులను నిర్మించారు. కాగా ముఖద్వారం ఎదుట నిర్మించిన షాపుల ముందు ప్రహరీతో పాటు స్థానిక జాతీయ రహదారి పక్కన ఆక్ర మణలను సైతం తొలగించలేదు.దీంతో నిర్మానుష్యంగా మారిన ఈ ప్రాంతంలో రాత్రిపూట అసాంఘీక కార్యక్రమాలతో పాటు మందుబాబులకు అడ్డాగా మారి మార్కెట్‌యార్డ్‌కు ధాన్యం విక్రయాలకు వచ్చే రైతులు మహిళా రైతులను ఇబ్బందికి గురిచేస్తున్నది. ఇప్పటికైనా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి నూతన పాలకవర్గం ప్రభుత్వం ద్వారా దుకాణ సముదాయ నిర్మాణ కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం ద్వారా పెండింగ్ బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టి దుకాణ సముదాయాన్ని వినియోగంలోకి తేవాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.

## ఒకరు దాడి చేస్తే మరి ఒకరిని అరెస్టు చేస్తారా

**★ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన..?**



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 12): రేవంత్ రెడ్డి సర్కార్ హయాంలో ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా అని బి ఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు...? భువనగిరి పట్టణంలో కాంగ్రెస్ గుండాలు బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేస్తే తమ కార్యకర్తలను అరెస్టు చేయడం ఏమిటని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా ఇదేనా ఇందిరమ్మ పాలన భువనగిరి బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ దోసం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడి ఫోటోలు పగలగొట్టి కాంగ్రెస్ గుండాలు ఆనందం పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎం సి, ఎం ఎం సి, కార్పొరేషన్ల అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, అర్కల కామేష్ రెడ్డి, నాయకులు భీమిడి జంగారెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రామన్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి లను అరెస్టు చేసి మీర్పేట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## లార్డ్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద్ జయంతి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 12):స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని లార్డ్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జిల్లెల గూడలోని వివేకానంద చౌరస్తాలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యువతకు ఆదర్శప్రాయమైన వ్యక్తిత్వం కలిగిన స్వామి వివేకానంద జయంతిని జరుపుకోవడం స్ఫూర్తిదాయకం అని అన్నారు. లార్డ్స్ వైస్ చైర్మన్ బేర్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...వివేకానందుడు వ్యక్తిత్వంలోని ధైర్యాన్ని తెగువను నేటి యువత అలవర్చుకోవాలని కోరారు. లార్డ్స్ విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలతో ఆ ప్రాంతమంతా జనసందోహ కరతాళ ధ్వనులతో మార్మోగి పోయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్లు రామిరెడ్డి సంతోష్, బి.శ్రీనివాసరెడ్డి, మరియన్ ఇన్చార్జి రేఖా సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడలతో పాటు ఉద్యోగ సాధనలో ముందుండాలి

**– కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి**





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 12): యువకులు క్రీడలతో పాటుగా ఉద్యోగ సాధనలో ముందుండాలని కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కడ్తాల్ మండల కేంద్రంలో గత మూడు రోజుల నుండి జరుగుతున్న ఐక్యత క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మినర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. అదేవిధంగా క్రీడలతో పాటుగా యువకులు ఉద్యోగ సాధన కొరకు కష్టపడి చదువుకోవాలని సూచించారు. అనంతరం టోర్నమెంట్‌లో విజయం సాధించిన ప్రధమ, ద్వితీయ జట్లకు లక్ష్మినర్సింహ్మారెడ్డి బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రాయికంటి బిక్షపతి, నాయకులు , క్రిడాజట్ల సభ్యులు ముత్తి కృష్ణ,సిద్ధిగారి దాసు,కొప్పు కృష్ణ,మంకీ మహేష్,ముసలి మహేష్, గురిగల్ల కృష్ణ,సిద్ధిగారి వెంకటేష్,కంబాలపల్లి అంజి, మంకీ శ్రీకాంత్,సిద్ధిగారి రాజా,వగ్గు మహేష్, కంబలపల్లి శ్రీకాంత్,మొగిల్ల మహేష్,సిద్ధిగారి సురేష్, వగ్గు రమేష్, కొప్పు వేణు, ముత్యాల శంకర్, కరుణాకర్,మురళి, శివ, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం, కాల్చడం చేస్తే చర్యలు

**తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ పోస్టర్‌ను విడుదల**



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 12): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాలుష్య నియంత్ర మండలి ఆధ్వర్యంలో బడంగ్పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆదివారం కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి నేతృత్వంలో కాలుష్య రహితంగా తీర్చిదిద్దటలో భాగంగా కాలుష్య నియంత్రణ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... కార్పొరేషన్ అన్ని డివిజన్ల పరిధిలోని రోడ్ల పక్కన బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం కానీ కాల్చడం కానీ వేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారిపై తగు జరమానా, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కమిషనర్ పి. సరస్వతి, మేనేజర్ నాగేశ్వరరావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, కార్పొరేషన్ కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు, డీ ఈ లు ఎ.యాదయ్య, జ్యోతి రెడ్డి,ఎ ఈ వినిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ యువతకు స్వామి వివేకానంద ఆదర్శం



**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి**

బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 12) : స్వామి వివేకానంద ప్రపంచ యువతకు ఆదర్శం అని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ ఎల్ ఎన్ ఎస్ కార్యాలయంలో భారతీయ జనతా యువమోర్చా మీర్పేట్ కార్పొరేషన్ నాయకులు కొత్త రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. వివేకానంద నేటి యువతకు ఆదర్శం కావాలని ఆయనను మార్గదర్శక భావించి ముందుకు సాగాలని కోరారు. వారి జయంతిని ప్రపంచ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు మల్లేష్ ముదిరాజ్, అరుణ ప్రభాకర్ రెడ్డి, గౌరీ శంకర్, నరేష్, పెడితే సుధాకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వార్డు సభల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు...

*మొదటిపేజీ తరువాయి...*

భూభారతి(ధరణి )పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. క్షేత్రస్థాయి సందర్శన జరిపి భూమి వ్యవసాయానికి యోగ్యమైనదా? కాదా? అన్నది నిర్ధారించాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, అలాగే గ్రామ స్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రెవెన్యూ అధికారులతో కమిటీలను నియమించుకుని విలేజ్ మ్యాప్, గూగుల్ మ్యాప్ ఆధారంగా వ్యవసాయ యోగ్యమైన భూములను నిర్ధారించాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 20వ తేదీ లోపు క్షేత్రస్థాయి సందర్శన ప్రక్రియను పూర్తి చేయాలని గడువు విధించారు. 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వివరాలను వెల్లడిస్తూ, గ్రామ సభ ఆమోదం పొందిన మీదట సంబంధి త పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు.సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా 12 వేల రూపాయలు అందించేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వ్యవసాయ కూలీ కుటుంబాలు ఆత్మీయ భరోసా పథకానికి అర్హులని కలెక్ట ర్ సూచించారు. లబ్ధిదారుల గుర్తింపులో ఎంపీడీవోలు, ఏపీవోలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ చేసే విషయం లోనూ క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి తలసరి ఆదాయం, భూమి కలిగి ఉన్న కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందించడమే కాకుండా, పాత కార్డులలో మార్పులు చేర్పులను సైతం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. అయితే ఎక్కడ కూడా డూప్లికేట్, డబుల్ రేషన్ కార్డులు జారీ కాకుండా పకడ్బందీ పరిశీలన చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. విమర్శలకు ఆస్కా రం లేకుండా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలన్నారు. ఎట్టి పరిస్థి తుల్లోనూ క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను, గ్రామ సభలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. క్షేత్రస్థాయి సందర్భంగా సేకరించిన వివరాలను, గ్రామ సభలో చేసిన తీర్మానాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచిం చారు. గ్రామసభల నిర్వహణకు కనీసం రెండు రోజుల ముందే సంబంధిత గ్రామాలు, వార్డుల ప్రజలకు ముందస్తుగా సమాచారం తెలియజేయాలని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులకు తావు లేకుండా గ్రామసభలు సాఫీగా జరిగేలా. చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డీఆర్డీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం సంయుక్త కార్యదర్శి మొరుగు నవీన్ సంతాప సభ

**- కీసర అంబేద్కర్ సంఘం నివాళి**



కీసర,మేజర్ న్యూస్(జనవరి,12): కీసర మండల అంబేద్కర్ సంఘం సంయుక్త కార్యదర్శి మొరుగు నవీన్ అకాల మరణం పట్ల తీవ్ర చింతను వ్యక్తం చేస్తూ, కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించారు.

**నవీన్ సేవలు చిరస్మరణీయం:**

సభలో పాల్గొన్న వారు, "మొరుగు నవీన్ హఠాన్మరణం అందరి హృదయాలను కుదిపేసింది. ఆయన చూపిన సేవా తత్వం, కృషి ఆదర్శప్రాయమైనవి. ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం," అని అన్నారు.

**సంతాప సభలో పాల్గొన్న ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో కీసర గ్రామ మాజీ ఎంపీటీసీ మచ్చాని జంగయ్య యాదవ్, పన్నాల బల్ రెడ్డి, శ్రీ బంగారు మైసమ్మ దేవాలయ చైర్మన్ తుడుం యాదగిరి, ఉపాధ్యక్షులు బక్కని కుమార్, పారినంది వేణుగోపాల్, కోశాధికారి కానుకుంటా శ్యామ్ కుమార్, సంయుక్త కార్యదర్శి కంచెమిది సంతోష్, బత్తుల ఆంజనేయులు, కట్ట శంకరయ్య, మాజీ వార్డ్ సభ్యులు శీలం మల్లేష్, కీసర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చినింగని బల్ రాజ్, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రే గణేష్, మల్లేశ్,తదితరులు పాల్గొన్నారు.

**అందరి నివాళి:** కీర్తి శేషులు మొరుగు నవీన్ సేవలను స్మరించుకుంటూ, ఆయన కుటుంబానికి అన్ని విధాలా మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు.

**సమాజానికి సేవలు కొనసాగించాల్సిన బాధ్యత:**

కీర్తి శేషులు మొరుగు నవీన్ స్ఫూర్తితో, సమాజానికి సేవ చేయడంలో మాకు తగిన ప్రేరణ లభిస్తుందని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమం కీసర మండల ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని పేర్కొన్నారు.

# కళ తప్పిన సంక్రాంతి





**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 12) :** తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు ఉన్న ప్రాముఖ్యతను గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. భోగి, సంక్రాంతి, కనుమ.. ఈ మూడు పండుగలను కలిసి పెద్ద పండుగ లేదా పెద్దల పండుగ అని చెప్పుకుంటారు. ఒకప్పుడు సంక్రాంతి నాటికల్లా వరి పంట కోతలు పూర్తయి ధాన్యం ఇళ్లకు చేరేది. ఒక్క సీజన్ మాత్రమే కాదు గతానికి... ఇప్పటికీ సంక్రాంతి పండుగ వాతావరణంలో ఎంతో తేడా వచ్చేసింది. ఆధునికత పరిణామాల నేపథ్యంలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా సంస్కృతి.. ఆచార వ్యవహారాల్లో స్పష్టంగా మార్పు కనిపిస్తోంది.

**గొబ్బెమ్మలు లేవు.. గంగిరెద్దులు కరువు.. :**

ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలలో ప్రతీ ఇంటా పశు సంపద ఉండేది. ధనుర్మాసంలో ఇంటి ముందు రంగవల్లులు పోటీలు పడి వేయడం.. చక్కటి పశువుల పేడతో గొబ్బెమ్మలు తయారు చేసి గుమ్మడి పూలతో అలంకరించి తీర్చిదిద్దేవారు. ఇప్పుడు అటువంటి అందమైన దృశ్యాలు ఎక్కడో ఒక చోట తప్పితే చాలా వరకు కరువైపోయాయి. ఇక పండుగ నెల వచ్చిందంటే చాలు.. గంగిరెద్దుల వారు తమ బసవన్నలతో గ్రామాలలో రకరకాల విన్యాసాలు చేసి అలరించేవారు. ఆదరణ తగ్గిపోతుండటంతో వారు కూడా రావడమే మానేసారు. వారి పిల్లలు కూడా బాగా చదువుకుని పైకెదగడంతో చాలా మంది ఆ వృత్తికి స్వస్తి చెప్పేశారు.

**హరిదాసుల గానం లేదు..:**

అలాగే సంక్రాంతి పండుగ వస్తే సందడి చేసే హరిదాసులు కనపడడం లేదు. ప్రజల నుంచి స్పందన కరువు కావడం.. ఉపాధికి సరిపడా ఆదాయం లేకపోవడంతో వారు వేరే వృత్తులు చూసుకుంటున్నారు. వారి పిల్లలను కూడా ఈ వృత్తిలో ఉండేందుకు ఎా ం ూ ు



ప్రోత్సహించడం లేదు. దీంతో గతంలో ప్రతి గ్రామంలో సంక్రాంతి సీజన్లో క న ఎ డ వారిదాసులు ఎక్కడో ఒక చోట వ రా ( త ఎ ు కనపడుతుండటం గమనార్హం.

**ప్రపంచీకరణ నేపథ్యంలో సాంప్రదాయాలు కనుమరుగు :**

ప్రపంచీకరణ తర్వాత డబ్బు ప్రవాహం పెరిగింది. గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం బాగా చదువుకునిఉన్నత స్థాయికి చేరుతున్నారు. సాంప్రదాయ కులవృత్తులు చేసే వారి సంఖ్య తగ్గుతోంది. కుల వృత్తులను కూడా చాలా మంది వదిలేస్తున్నారు. దీంతో ప్రాచీన ఆచారాలు మరుగునపడి పోతున్నాయి. సినిమా.. తాజాగా సెల్ ఫోన్ ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆదరణ పొందిన హరిదాసుల వంటి నాటక రంగం వారు ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారిస్తున్నారు. క్రమేపీ తెలుగుదనం కలిగి ఉండే కార్యక్రమాలు పూర్తిగా కనపడవేమో అని సంస్కృతి అభిమా నులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే గుడ్డిలో మెల్లలా కనుమరుగవుతున్న సాంప్రదాయాలను కాపాడేందుకు కొన్ని సంస్థలు, ముఖ్యంగా విద్యా సంస్థలలో సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తుండటం ఊరట కలిగించే అంశమే. మనం సైతం మన పిల్లలకు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల ఆసక్తి కలిగేలా అవగాహన కలిగించాలని ప్రత్యేకంగా నేటి దినపత్రిక సూర్య పాఠకుల కు, అధికా రులకు, నాయకులకు ఇలా చెప్పుకుంటూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 12):

ఎన్నో ఎళ్ల క్రితం ఒకే పాఠశాలలో మొదటి తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివిన విద్యార్థులు ఓ వేదికను ఏర్పాటు చేసుకొని తమ తమ చిన్ననాటి అనుభూతులను పంచుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గౌవరంగా పిలిచి సమావేశాన్ని నిర్వహించుకున్నారు. ఆదివారం దోమ మండల పరిధిలోని బొంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 2004-2005 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు గత 20 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఒక్కొక్కరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గడిపిన మధురమైన జ్ఞాపకాలను నెమరువేసుకోని ఆనందోత్సవాలతో గడిపారు. నాటి ప్రధానోపాధ్యాయులు ప్రభులింగం, ఉపాధ్యాయులు కేశవులు, నర్సింహులు, రమాదేవి, రఫత్సూల్తాన, అరుణ, ఆనంద్రెడ్డి, గోపాల్ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారితో పలు విషయాలను పంచుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు శాలువ, పూవ్వుల మాలతో మెమోంటోలను అందజేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన మండల విద్యాదికారి వెంకట్ పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పూర్తి విద్యార్థులు ఏ రంగంలో పని చేసిన కుటుంబాలను బాగు చేసుకుంటూ జీవనం సాగించాలన్నారు. అనంతరం ఎంఈఓను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందుడు యువతకు ఆదర్శం

- మండల కేంద్రంలో వివేకానందుని జయంతి వేడుకలు
- సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు మల్లేశం ముదిరాజ్



పూడుర్ మేజర్ న్యూస్ (జనవరి 12):

దేశ ప్రతిష్టతను విశ్వవ్యాప్తి చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని ఓబీసీ నాయకులు సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు మల్లేష్ ముదిరాజ్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

యువత అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు యువకులు సమయపాలన పాటించి దూర దృష్టితో ముందుకు వెళ్ళినప్పుడే అనుకున్న గమ్యాన్ని చేరుతామని తెలిపారు యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, వెంకటయ్య, వివేకానంద యూత్ అధ్యక్షులు ముడిమ్యాల జంగయ్య, బీజేవైఎం అధ్యక్షులు చాకలి పాండు, ఉపాధ్యక్షులు కృష్ణ చారి, పరిగి మార్కెట్ కమిటీ సభ్యులు కొండపల్లి రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు సాకలి బుచ్చన్న, అనంతరాములు, గౌరేశం, శ్రీనివాస్,కిరణ్, విట్టల్ గోంగూపల్లి బూత్ అధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

★సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వివిధ గ్రామాల్లో క్రికెట్ టోర్నమెంట్లను ప్రారంభించిన ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 12): మట్టిలో మాణిక్యాల్లా ఉత్తమప్రతిభ ఉండి తగిన గుర్తింపుకు నోచుకోని గ్రామీణ క్రీడాకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించి వారు జాతీయ , అంతర్జాతీయస్థాయిలో రాణించేందుకు తోడ్పాటునందించాలని లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్‌నాయక్ కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ క్రీకారుల అభ్యున్నతికి ప్రతి గ్రామంలో క్రీడామైదానాలు ఏర్పాటుచేయడంతో పాటు క్రీడాభివృద్ధికి అధిక నిధులు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్‌లను ఆదివారం స్థానిక నాయకులతో కలిసి దశరథ్‌నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా మండల పరిధిలోని గడ్డమీదతాండ గ్రామపంచాయతీలో చినావత్ లక్ష్మణ్‌నాయక్ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ముద్విన్ గ్రామపంచాయతీ పరిధిలోని కోర్చకొండ తాండలో సభావట్ చందులాల్ నాయక్ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక నాయకులతో కలిసి మాజీ జడ్‌పిటిసి ప్రారంభించారు. అదేవిధంగా గోవిందాయపల్లితాండలో గోవిందాయపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులంతా తమలోని ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు నాయక్, పిసిసి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్,ఆయా తాండాలు, గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు చత్రు నాయక్, పాండు, రమణ శారద పాండు, రమేష్, రాందాస్, రాజా, సోమల శివరాం, బన్సీ, సైలాల్, మన్య, మహేష్, లక్ష్మణ్, రవి, మల్లేష్, బాలగోపాల్, రాజేందర్ కుమార్, రాజునాయక్, పాండునాయక్, దేవునాయక్, వీరనాయక్, సూర్య, రమేష్ పాల్గొన్నారు.



# యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద

## మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్



కొందర్గు, మేజర్‌న్యూస్ ( జనవరి 12):యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద అని మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ అన్నారు. వివేకానంద 162 వ జయంతిని పురస్కరించకుని ఆదివారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని వివేనందుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సేవాసమితి అధ్యక్షులు శ్రీకాంత్, రాజేష్ పటేల్ మాట్లాడుతూ...యువత స్వామి వివేకనందుని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తన ప్రసంగాల ద్వారా యువతో స్ఫూర్తి నింపడంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా భారత దేశం గొప్పతనాన్ని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. యువకులు ఆయన పుట్టిన రోజులు ఎంతో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శివశంకర్, యాదగిరి,వినోద్ కుమార్, నరేష్, రాజేష్, శివ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ ఆర్థిక సహాయం



మాడ్గుల,మేజర్‌న్యూస్(జనవరి 12): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన మల్లోజు బాలస్వామి గతకొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల 6న మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్ కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ఆదివారం స్థానిక నాయకులతో కలిసి బాలస్వామి మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ మృతుడి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మృతుడు మల్లోజు బాలస్వామి బాల్యస్నేహితులైన కొల్కులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 1991-92 పదవతరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు స్వచ్ఛందంగా సమకూర్చిన 28వేల రూపాయల ఆర్థికసహాయాన్ని మృతుడి కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు భట్టు రామకృష్ణారెడ్డి, జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్, పూర్వ విద్యార్థులు గంగాపురం శ్రీశైలం, భట్టు హనుమంత్ రెడ్డి, నక్కనమోని మల్లేష్, ఎరుకల యాదయ్య, మొగుతాల వెంకటయ్యగౌడ్, మల్లోజు నర్సింహ్మాచారి, నాగిల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ యువ రైతు ఇమ్మిడి ప్రవీణ్ పటేల్




మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 12): యువ రైతు పురస్కార కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్ పేట్ గ్రామానికి చెందిన ఇమ్మడి ప్రవీణ్ పటేల్‌కు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువ దినోత్సవం సందర్భంగా సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఆధ్వర్యంలో ఆదివారం జూబ్లీహిల్స్ రూట్స్ కాలేజీ ఆడిటోరియంలో ఘనంగా యువ రైతు పురస్కార కార్యక్రమంలో ఎమ్మెస్సి ప్రోపెసర్ కోదండరాం చేతులమీదుగా ఉత్తమ యువ రైతు పురస్కారం అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,రూట్స్ కాలేజీ అధినేత భిక్షపతి పడాల పాల్గొన్ని తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ జిల్లాల వచ్చిన యువ రైతులకు పురస్కారాలు అందజేశారు.ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం.... మాట్లాడుతూ యువ రైతులు సంఘటితం అయి కొత్త రకపు వ్యవసాయాన్ని చేయాలని సూచించారు.భిక్షపతి పడాల మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భావి తరాలకు శుభ పరిణామం అని సందేశం వ్యక్తం చేశారు.

సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ అధ్యక్షుడు రవీందర్ ర్యాడ మాట్లాడుతూ దేశమంటే మట్టి ,మనుషులు మాత్రమే కాదు యువకులు,రైతులు అని,యువకులు రైతులుగా మారి వ్యాపార దోరణిలో బంగారాన్ని పండిస్తే మన దేశం విశ్వ గురువుగా మారుతుంది ఆశాభావం తెలియజేశారు.దేశానికి వెన్నుముక రైతు, యువ రైతులంతా జై జవాన్, జై కిసాన్ అనే నినాదం తో ముందుకు సాగాలని పిలుపు నీ ఇచ్చారు, అలాగే జనవరి 12 తేదీని కేంద్ర ప్రభుత్వం యువ రైతు దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు ఆర్మూర్ శ్రవణ్, బీసీ రాష్ట్ర యువ నాయకుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉపరాష్ట్రపతిని సన్మానించిన మాజీ సర్పంచ్



గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 12):స్వర్ణ భారత్ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకన్న నాయుడు దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన హిమాయత్ సాగర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు.

# దేశ ఔనత్యాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద

★ఎల్మటి దేవేందర్‌రెడ్డి, ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 12): యువతకు సూర్తిప్రధాత, భారతదేశ ప్రతిష్టను విశ్వవాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకనంద అని నాయకులు ఎల్మటి దేవేందర్‌రెడ్డి,ఏనుగు జంగారెడ్డిలు అన్నారు. వివేకనంద 162 జయంతి పురస్కరించుకుని కందుకూరు మండల పరిధిలోని దెబ్బడగూడలో వివేకనంద యువజన సంఘం అధ్యక్షులు కళ్ళెం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, యువకులతో కలిసి వివేనంద విగ్రహానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. ఈసందర్భగా వారు మాట్లాడుతూ.. దేశ ఔనత్యాన్ని దశదిశలా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి, యువతకు ఆరాధ్యుడు, మన ధర్మాన్ని , దార్శనికతకు ఉన్న గొప్ప తన్నాన్ని ఇతరులు తెలుసుకునేలా ప్రబోధించిన మహనీయుడు స్వామి వేవేకుడని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా వివేకనందుని సూర్తిగా తీసుకుని యువత ముందుకు నడుస్తుందని తెలిపారు. యువత తమలోని నిద్రావస్థలో ఉన్న శక్తిని జాగృత పరిచేవిధంగా కృషి చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకనందుడని అన్నారు. ప్రతి యువత వివేకనందుని ఆధర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సామ వెంకట్‌రెడ్డి, కళ్ళెం సత్తిరెడ్డి, సురసాని భూమిరెడ్డి, కళ్ళెం చెన్నారెడ్డి,కొలను విజ్ఞేశ్వర్‌రెడ్డి, పోరెడ్డి మాధవరెడ్డి, అమరవాది శ్రీనివాస్ గుప్త, ఎల్మటి గోవర్ధన్‌రెడ్డి, కొలను ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణముదిరాజ్ సంఘం



గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 12) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన సంవత్సర 2025 సందర్భంగా ఈరోజు బండ్లగూడజాగిర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కావాలి పండు ముదిరాజ్ ఆహ్వానం మేరకు రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొని నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఖంఅఖి చైర్మన్ రాందాస్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘ ఉపాధ్యక్షులు నరసింహులు, ఏం వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి బుచ్చయ్య, పి సతీష్ , చంద్ర శేఖర్, భీమయ్య, బి ఆర్ కృష్ణ , ఆర్ ఎంకట్య, బి గోపాల్, బి శ్రీనివాస్, పి యాదయ్య, ఏం మల్లేష్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు, సాంస్కృతిక సాంప్రదాయాలు

## శ్రీ హర్ష స్కూల్ లో అంబరానంటిన సంక్రాంతి సంబరాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 12):విద్యార్థులకు, విద్యతోపాటు సాంస్కృతిక సంప్రదాయాలు బోధించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నమని శ్రీ హర్ష టెక్నో స్కూల్ చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ హర్ష టెక్నో స్కూల్ లో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్కూల్ ఆవరణలో రంగురంగుల ముగ్గులు వేసి, భోగి మంటలను ఏర్పాటు చేశారు. రంగవల్లులు, గొబ్బెమ్మలతో స్కూల్ ప్రాంగణాన్ని అలంకరించారు. విద్యార్థుల హరిదాసు వేషధారణ, కీర్తనలు, భోగిపండ్లు, భోగి మంటలు తదితర కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం మంచి ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు స్కూల్ చైర్మన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్ష స్కూల్ కర్రస్పాండెంట్ ఉస్కెమూరి శిరీష, స్కూల్ ప్రిన్సిపల్ వి స్వప్న, అకాడమీ డీన్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిఘా నేత్రాలతో నేరాల నియంత్రణ...

● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ● సిసి కెమెరాలను ప్రారంభించిన వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి




మాట్లాడుతున్న తోటకూర వజ్రేష్ యాదవ్.

మేడిపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 12)ఃనేరాల నియంత్రణలో నిఘా నేత్రాలు ఎంతో కీలకమని టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు అన్నారు. ఈ మేరకు ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ రాసాల వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 200 సీసీ కెమెరాలను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్‌తో కలిసి సీసీ కెమెరాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చన్నారు.సీసీటీవీ కెమెరాలతో



సిసి కెమరాలు ప్రారంభిస్తున్న దృశ్యం.

మరింత భద్రత ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపోలు రాములు,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ ,మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి,మేడిపల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ బాలస్వామి కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మేయర్ అజయ్ యాదవ్‌కు బొకే అంద జేస్తున్న కార్పోరేటర్ వెంకటేష్ యాదవ్.

# బసవేశ్వరుడి ఆలోచన విధానాలను అలవర్చుకోవాలి

● రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్
● వీరశైవ సమాజం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన శుభప్రద్ పటేల్

వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి 12)ఃబసవేశ్వరుడి ఆలోచన విధానాలను ప్రతీ ఒక్కరు అలవర్చుకొని ముందుకు సాగాలని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు.ఆదివారం వికారాబాద్ ఎన్నెపల్లి లో వీరశైవ సమాజం , బసవేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆయన సొసైటీ ప్రెసిడెంట్ బస్వారాజ్, సమాజం ప్రెసిడెంట్ విజయ్ కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కులమత వర్గ, లింగ విభేదం లేకుండా అందరూ సమానమేనని చాటి చెప్పిన మహనీయుడు బసవేశ్వరుడు, ఆయన చూపిన బాటలోనే నడవాలని పిలుపునిచ్చారు. సర్వమానవ సమానత్వాన్ని ప్రబోధించిన విశ్వగురువుగా అందరి హృదయాల్లో బసవేశ్వరుడు చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన కొని



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న శుభప్రద్‌పటేల్.

యాడారు.ఈ కార్యక్రమంలో సమాజం పెద్దలు ఆత్మలింగం ,సంపూర్ణ ఆనంద్, వీరేశం, వీరన్న, బిచాప్ప, విద్యాసాగర్, వీరకాంతం, శివకుమార్, భద్రప్ప, రవిశంకర్, సంతోష్, సి.విజయ్ పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రధాత

● కరన్‌కోట్ ఎస్ఐ పి.విఠల్ రెడ్డి



వివేకానందుడి విగ్రహనికి పూలమాల వేస్తున్న ఎస్ఐ విఠల్ రెడ్డి.

తాండూరు రూరల్,మేజర్‌న్యూస్ (జనవరి 12)ఃస్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిప్రధాత అని కరన్ కోట్ ఎస్ఐ పి.విఠల్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం తాండూరు మండలం కరన్ కోట్ గ్రామంలో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ విఠల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యంతో ప్రయాణించాలని, అనుకున్న లక్ష్యం సాధించాలంటే నిరంతరం శ్రమించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ లక్ష్యసాధన దిశగా ప్రయాణించాలన్నారు. స్వామి వివేకానంద భారదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశ దిశల చాటిన మహనీయుడని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ హేమంత్ కుమార్, యువకులు బోయ అశోక్ కుమార్, సుధాకర్ గౌడ్, గౌస్, జగదీష్, హన్మంతు, ఉమేష్ తదితరులున్నారు.

## దేశం గర్వించదగ్గ మహనీయుడు స్వామి వివేకానందుడు.. : దగ్గుల శ్రీహరి గౌడ్



వివేకానందుడి విగ్రహనికి పూలమాల వేస్తున్న శ్రీహరి.

నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (జనవరి 12):విద్యార్థులు, యువకులు ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువకులు విద్యార్థులు, సమాజమంతా ముందుకు సాగాలని దగ్గుల శ్రీహరి గౌడ్ అన్నారు.ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకొని మండలం పరిధిలోని మాదిరెడ్డిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దగ్గుల శ్రీహరి గౌడ్ మాట్లాడుతూ .. నేటి యువతకు దేశభక్తి, సమాజ సేవలో స్వామి వివేకానందుడు ఆదర్శమని అన్నారు. వివేకానందుడు బోధించిన అంశాలు పుస్తకాలలో చాలా రూపంలో ఉన్నాయని వాటిని చిన్నతనం నుండే ప్రతి ఒక్కరూ ఆచరిస్తే వ్యక్తిగత అభివృద్ధి, సమాజ సేవ, క్రమశిక్షణ అలవాటు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణశ్యం గౌడ్, పవన్ కుమార్, మల్లేశం, వెంకటేష్, శివకుమార్, వినయ్, రాఘవేందర్ గౌడ్, సాయి తేజ, హరికృష్ణ, నితీష్ గౌడ్, నవీన్, అరుణ్ కుమార్, శ్రీధర్, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్

కొడంగల్, జనవరి 12 (మేజర్ న్యూస్): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ తండాకు చెందిన రమణిబాయి ఆదివారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ తన వంతుగా అందించిన రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీను, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి...

● బీజెపీ మాజీ జిల్లా అధ్యక్షుడు టి.సధానంద రెడ్డి



వివేకానందుడి జయంతి వేడుకల్లో బీజెపీ నేతలు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి 12)ఃస్వామి వివేకానందుడి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని బీజెపీ మాజీ జిల్లా అధ్యక్షుడు టి.సధానంద రెడ్డి తెలిపారు. వివేకానందుడి జయంతి సందర్బంగా ఆదివారం వికారాబాద్ పట్టణంలోని వివేకానందుడి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నమస్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు.దేశంలోని యువతకు స్వామి వివేకానంద ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో బీజెపీ నేతలు నవీన్ కుమార్,అమరేందర్ రెడ్డి,ప్యాట శంకర్,తదితరులున్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షల వాల్ పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే టి ఆర్ ఆర్...

వాల్ పోస్టర్స్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్.



పరిగి,మేజర్ న్యూస్ (జనవరి 12)ఃగురుకుల ప్రవేశ పరీక్షల వాల్ పోస్టర్ విడుదలను ఆదివారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమ్మోహన్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీ.తామస్ రెడ్డి పరిగి సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్, టి రమణ నంచర్ల సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్ పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు భాస్కర్, శ్రీకాంత్ రెడ్డి, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 12)ః కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఒక్కటై కలుసుకున్నారు. అలనాటి గుర్తులు నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మా నం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు భాస్కర్ రెడ్డి, గోపాల్, ఉస్మాన్ అలీ, మల్లారెడ్డి, మారుతి రావు, చిన్నస్వామి పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, శంకర్, చిన్న గోపాల్, కుర్ర రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 12) : స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాల కోసం పనిచేయాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకుని చేవెళ్లలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహానీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. దేశ భవిష్యత్తులో యువత పాత్ర కీలకమన్నారు. స్వామి వివేకానంద ఆనాడే ఉక్కు నరాలు, ఇనుప కండరాలు, వజ్రసంకల్పం గల 100మంది యువకులను ఇస్తే దేశ చరిత్రనే మారుస్తామని అని చెప్పారని, ఇలాంటి మాటలు ఎన్నో చెప్తూ మన దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసిన ఘనత స్వామి వివేకానంద అని గుర్తు చేశారు. భారతీయ ఆధ్యాత్మికతను పునర్జువింపచేయడంలో యువశక్తిని చైతన్యపర్చడంలో వివేకానందుని కృషి అమూల్యం, తరసాధ్యమని, ప్రవచనాలు నిత్యం ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతున్నాయన్నారు. వివేకానందుని స్ఫూర్తి బాటలో నడుస్తూ ఈ దేశ ఔన్నత్యాన్ని గౌరవాన్ని కాపాడడం కోసం యువత శక్తిని జాగృతం చేస్తూ ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు. భారతీయతత్వం, మన సనాతన ధర్మం మరోసారి దేదీప్యమానంగా వెలిగేలా, వివేకానంద స్ఫూర్తి మంత్రం ప్రపంచానికి కొత్తదారిని చూపేలా యువత, విద్యార్థులు పనిచేయాలని, దేశ సంస్కృతి సాంప్రదాయం కాపాడవల్సిన బాధ్యత యువతపై ఎంతగానో ఉందన్నారు. అదే ఆయనకు మనమిచ్చే ఘననివాళి అని తెలిపారు. అనంతరం మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ ద వెన్యూ కన్వెన్షన్‌లో జరిగిన సంక్రాంతి సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్‌రత్నంతో కలిసి డా.వైభవ్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా చేవెళ్ల మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో జరిగిన మల్లన్న జాతరలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో స్టేట్‌కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, మల్లారెడ్డి, డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణాగౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తి సత్యనారాయణయాదవ్, ఉపాధ్యక్షులు కృష్ణమోహన్, నాయకులు గుడుపల్లి మధుసూదన్‌రెడ్డి, బొబ్బిలి కుమార్, చేగూరి ప్రవీణ్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, త్రినేత్ర, జయసింహారెడ్డి, పెద్దోళ్ల కృష్ణ, ఎదిరే రమేష్, సామ కృష్ణారెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీతంరెడ్డి, అభిలాష్‌బాబు తదితరులు ఉన్నారు.

# వైభవంగా గోదాదేవి రంగనాథస్వామి కళ్యాణోత్సవం

**కళ్యాణానికి తరలివచ్చిన భక్తులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 12): కడ్తాల్ మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో ఆదివారం గోదాదేవి, రంగనాథస్వామి కళ్యాణోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి వంశస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామివారి కళ్యాణాన్ని తిలకించడానికి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల భక్తులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి కళ్యాణోత్సవంలో కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణానికి హాజరైన భక్తులకు స్థానిక అండేకార్ రాఘవేందర్ కుటుంబీకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్, వేణు, చెన్నకేశవస్వామి ఆలయ ధర్మకర్తలు బాచిరెడ్డి వెంకటరెడ్డి, గుద్దేటి వెంకటేష్ గుప్త, ఆలయకమిటి చైర్మన్ పాలాది ఆంజనేయులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, నాయకులు, భక్తులు బాచిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చేగూరి వెంకటేష్, గూడూరు సాయిరెడ్డి, హనుమానాయక్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేష్, మాజీ వార్డు సభ్యులు రామచందర్‌నాయక్, భక్తులు, నాయకులు ప్రభు లింగం, గంజి అంజయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన రాజకీయాలు సల్పిన మేధావి సూధిని

**– కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి**



మాడ్గుల,మేజర్‌న్యూస్(జనవరి 12): విలువలతో కూడిన రాజకీయాలు సల్పి మాడ్గుల మండలానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహిత దివంగత సూధిని జైపాల్‌రెడ్డి అని కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి పదవి దక్కే అవకాశం ఉన్నా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకొరకు తృణప్రాయంగా ఆ పదవిని కాదనుకున్న గొప్ప నాయకులు సూధిని అని కొనియాడారు. ఈ మేరకు ఆదివారం శరత్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయజీవితంలో పలుమార్లు మంత్రిగా, పార్లమెంట్ సభ్యులుగా, శాసనసభ్యులుగా పనిచేసిన అపార అనుభవంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఎస్‌జెఆర్ పాత్ర మరువలేనిదన్నారు. ఈనెల 16న హైద్రాబాద్ నెక్లెస్ రోడ్డులోని స్మృతిస్థల్ వద్ద దివంగత సూధిని జైపాల్‌రెడ్డి 83వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి సూధిని అభిమానులు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని శరత్‌రెడ్డి కోరారు.

# దుండగులను కఠినంగా శిక్షించాలి

**– మెయిన్ స్ట్రీం మీడియా డిమాండ్**



ఫరూఖ్‌న గర్ , మేజర్‌న్యూస్ (జనవరి 12) : చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బస్తర్ జంక్షర్ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రనుఉ దారుణంగా హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని షాద్‌నగర్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు జర్నలిస్టులు ఆందోళన కార్యక్రమం నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మెయిన్‌స్ట్రీమ్ మీడియా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ దేశంలో గౌరి లంకేశ్ మొదలుకొని వాస్తవాలను వెలుగులోనికి తెస్తున్న జర్నలిస్టుల హత్యకు పాల్పడుతున్నారని, పాలకులే వీటిని నిరోధించాలన్నారు. బస్తర్ ప్రాంతంలో దాదాపు రు.120 కోట్ల అవినీతిని వెలుగులోనికి తెచ్చినంత మాత్రాన సదరు జర్నలిస్టుపై క క్ష్య పెంచుకున్న కాంట్రాక్టర్ అతన్ని హత్య చేశాడని తెలిపారు. అతనిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే ప్రత్యేక చట్టాలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఖాజాపాషా కేపి, లక్కాకుల రమేశ్, శ్రీశైలం, నరేష్, జాకీర్, రాకేశ్, సాయినాథ్ రెడ్డి, కృష్ణ, అరుణ్‌కుమార్, ఫణీంద్ర, రమేశ్, ఆలుగొండ శ్రీను, మల్లికార్జున్, దరమ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

**★ కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 12) : నేటి యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. వివేకానందుని జయంతి సందర్భంగా ఆదివారం ఆరుట్ల గ్రామంలో వివేకానంద విగ్రహం వద్ద 162 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత యువతలో చైతన్యాని రగిల్చి, భారతదేశం గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనుడు వివేకానందుడని, ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ప్రతి రంగంలో ముందుండాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షుడు రావుల భాషయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ సలాం, నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, వెదిరే రమణారెడ్డి, మార లక్ష్మణ్, బుగ్గరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఏబివిపి ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి ఉత్సవాలు

**★ఆమనగల్లు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఏబివిపి నాయకుల ర్యాలీ**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 12): స్వామివివేకానంద 162వ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఆమనగల్లు పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, కౌన్సిలర్‌లు ఏబివిపి నాయకులతో కలిసి స్థానిక వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏబివిపి నాయకులు పట్టణంలోని జాతీయ రహదారిపై శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు విజయ్‌కృష్ణ , విక్రమ్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఎర్రవోలు శ్రీను, నాయకులు శ్రీకాంత్‌సింగ్ , ఏబివిపి రాష్ట్ర నాయకులు లండం మల్లేష్, గోరటి భరత్, నాయకులు కొట్ర సురేష్, మోక్తల సాయి,చెన్నంశెట్టి మల్లేష్, సుమన్‌నాయక్, తరుణ్, శివ, సాయి,శంకర్,బద్రు నాయక్, శ్రీను, వడ్డే రాజు, నాగిళ్ళ లక్ష్మణ్, వరికుప్పల శ్రీను,శిరి, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల దాడి...బిఆర్‌ఎస్ నాయకుల అరెస్ట్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 12):భువనగిరిలో బిఆర్‌ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేస్తే జల్ పల్లిలో బిఆర్‌ఎస్ నాయకులను అరెస్ట్ చేస్తారా అని జల్ పల్లి బిఆర్‌ఎస్ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్ ప్రశ్నించారు. భువనగిరిలో బిఆర్‌ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడి దృష్ట్యా, ఆ దాడిని బిఆర్‌ఎస్ నాయకులు ఎక్కడ స్పందిస్తారో అని జల్ పల్లి బిఆర్‌ఎస్ నాయకులను ఆదివారం ఉదయం పహాడి షరీఫ్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ. శనివారం భువనగిరి బిఆర్‌ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం పైన కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్‌ఎస్ కార్యాలయం పై దాడి చేసి, ఆపై బిఆర్‌ఎస్ నాయకులని అరెస్టు చేయించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. బిఆర్‌ఎస్ కార్యాలయం పై దాడి చేసిన వారి పైన చర్యలు తీసుకోకుండా, మమ్మల్ని అరెస్టు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు అర్జున్.

# స్వామి వివేకానంద ఆధ్యాత్మిక సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్


మందిపల్‌లో....


చౌడాపూర్‌లో...

చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 12): చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్, మరికల్,చౌడాపూర్ మండల కేంద్రంలో ఉన్న స్వామి వివేకానంద యువజన సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యువజన సంఘ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అంబేద్కర్ యువజన సంఘల నాయకులు మాట్లాడుతూ... ముఖ్యంగా యువతకోసం ఆయన ఎంతో తపించారు.భారతదేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని, యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారు. అందుకే డబ్బు లేని వాడు కాదు జీవితంలో ఒక ఆశయం అంటూ లేని వాడు అసలైన పేదవాడు అని అనేవారు వివేకానందడు.ఆయన ఎప్పుడు కూడా గొర్రెలలా కాదు సింహంలా ధైర్యంగా బ్రతకమని దేనికి భయపడవద్దని అంటారు. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన కొంతమంది యువకులను నాకు అప్పగిస్తే ఈ దేశం స్వరూపాన్నే మార్చేస్తాను అని స్వామిజీ తరచూ అనేవారు. మన దేశంలో యువత మనసులో స్ఫూర్తి నింపినవారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయన పుట్టినరోజు జనవరి 12 ను యువజన దినోత్సవం గా జరుపుకుంటారు అని అన్నారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్ధేశం చేశారు. అదేవిధంగా స్వామి వివేకానంద సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచారు. జీవితం నిరాశ నిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయ భ్రాంతులకు గురైనపుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్ళి ఏమిచెయ్యాలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నపుడు ఒక్కసారి స్వామి వివేకానందకి సంబందించిన పుస్తకాలు, సూక్తులను చదవండి అని యువకులకు సూచించారు. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగుతుంది. జీవితానికి అసలైన అర్ధం తెలుస్తుంది. నిద్రానమై ఉన్న భారతజాతిని మేల్కొలిపిన ఆ మహనీయుడు, యుగ పురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచే ఉంటారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల యువజన సంఘాల సభ్యులు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో ...

# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన బాబా గూడ



శామిర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 12): అయ్యప్ప స్వామి నామస్మరణతో తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని బాబా గూడ ప్రాంతం భక్తి మయమైంది. 40 రోజుల పాటు మాలధారణతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అయ్యప్ప స్వాములు, సత్యం గురు స్వామి ఆధ్వర్యంలో శబరిమలకు తరలి వెళ్లారు.ఇరుముడి కట్టే వేళ బాబా గూడలో పోచమ్మ తల్లి ఆలయం వద్ద అయ్యప్ప నామస్మరణ ఘోషలు మారుమ్రోగాయి. స్వాములు పడి కాల్చి పూజలు నిర్వహించగా, భక్తుల హర్షధ్వానాలతో ఆ ప్రాంతం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. స్వాములు శబరిమలకు వెళ్లే సమయంలో కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భజన బృందం, భక్తులు, అయ్యప్ప మాలధారణ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నస్కల్ ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన రితిక్ రెడ్డి...


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రీతిక్ రెడ్డి.



పరిగి,మేజర్ న్యూస్ (జనవరి 12):పరిగి మండలం నస్కల్ గ్రామంలో నిర్వహించి న నస్కల్ ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం యువ నాయకులు టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటానని పేర్కొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

● ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

● విజేతలకు బహుమతులు అందజేత





కొడంగల్, జనవరి 12 (మేజర్ న్యూస్): మకర సంక్రాంతి పండగను పురస్కరించుకొని జిల్లా ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవి రెడిమిక్స్ కాంక్రిట్ కొడంగల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో 40 మంది మహిళలు పాల్గొనగా అందమైన రంగులలో ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. పోటీల్లో మొదటి బహుమతిని బోయిని సరిత, స్వప్న, ద్వితీయ బహుమతిని బోయిని సౌజన్య, సరిత, త తీయ బహుమతిని సూరయిపల్లి పార్వతీ, సౌమ్య అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కటకం శివకుమార్‌గుప్త, ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, పురోహితులు ధరూరీ శ్రీనివాసచార్యు లు, రామస్వామి, ఓంప్రకాశ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మురారివశిష్ట, కేవీ.రాజేందర్, డ్రాయింగ్ మాస్టర్ బసలింగప్ప, వెంకట్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు చంద్రప్ప, శ్రీ బాలాజీ పాడుతాతీయగా అధ్యక్షుడు గోపాల్, ఇందనూర్ బషీర్, బాల ప్రకాశ్, ఆర్యవైశ్య సంఘం సవిత, అనిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి: నాగారం మున్సిపాలిటీలో 2కే రన్





కీసర,మేజర్, (జనవరి, 12):స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నాగారం మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమం శిల్పా లేఔట్, సెరినిటీ స్కూల్ వద్ద నిర్వహించబడింది. కరాటే విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ, యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. "ఇనుప కండరాలు, వజ్రకఠోరమైన మనసు గల యువత భారతదేశానికి అవసరం" అని ఆయన పేర్కొన్నారు.జిల్లా కార్యదర్శి గణపురం శ్యాంసుందర్ శర్మ విద్యార్థులకు ట్రోఫీలు బహుకరించి, "నేటి యువత రేపటి అభినవ వివేకానందులు కావాలి" అని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం మేడ్చల్ అసెంబ్లీ బీజేపీ ఇంచార్జ్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమలరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి తరిగొప్పుల బాలరాజు, కౌన్సిలర్లు బుద్ధవరం లక్ష్మి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు బొమ్మిడి బుచ్చిరెడ్డి, బుద్ధవరం వేణుగోపాల్, నక్క కిషోర్ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, రామక్కపేట రవీందర్ రెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, కర్ర వెంకటేశ్వర్ రావు, మంచాల మహేందర్, ఎలసాని నాగరాజు యాదవ్, ఏనుగు మహేందర్ రెడ్డి,బిజెపి యువ నేత కౌకుట్ల కౌకుట్ల రాహుల్ రెడ్డి, వొళ్ళల శ్రీనివాస్, జూపల్లి నరేష్, గిరి గౌడ్ తదితరులు ఉన్నారు.

# వివేకానందుని అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలి

● బీసీ కమిషన్ మాజీ మెంబర్ శుభప్రద్ పటేల్ వెల్లడి


వివేకానందునికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 12): స్వామి వివేకానందుడిని ఆదర్శనీగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో వెళ్ళాలి అని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ పేర్కొన్నారు.వివేకానందుని జయంతి సందర్బంగా ఆదివారం నాడు తాండూరులోని శాంత్ మహల్ చౌరస్తాలో ఉన్న వివేకానందుని విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పటేల్ మాట్లాడుతూ... దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి అని అన్నారు. స్వామి వివేకానందుడు మన దేశానికే కాదు యావత్తు ప్రపంచయువత కు స్ఫూర్తి అని చెప్పారు. మహానీయుల జీవిత చరిత్రలు తెలుసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలి అని అన్నారు. యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలొ వివేకా సేవా సమితి ప్రతినిధులు రామకృష్ణ, సంగమేశ్వర్, మహేష్ ట్రస్ట్ సభ్యులు బానుప్రసాద్, హరీష్, విజయ్, సాయి, మనోహర్, వంశీ, విష్ణు తదితరులు ఉన్నారు.

# సూర్య ఆశయాలు - సమాజ చైతన్యానికి వెలుగులు

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- ఈటల నివాసంలో 2025 సూర్య క్యాలండర్ ఆవిష్కరణ



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి, 12): సూర్య పత్రిక ప్రజల గళాన్ని ప్రతిబింబించే గొప్ప వేదికగా నిలుస్తోంది అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం ఆయన తన నివాసంలో సూర్య నూతన క్యాలండర్ 2025 ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సమాజ చైతన్యానికి కొత్త వెలుగులు నింపడం సూర్య పత్రిక లక్ష్యమని, ప్రజల సమస్యలపై దృష్టిపెట్టి సమాజ అభ్యున్నతికి మార్గదర్శకంగా పనిచేస్తోంది," అని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రముఖులు నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, బీజేపీ మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జ్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రం రెడ్డి,నాగారం మున్సిపల్ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, షామిర్ పేట మండల సీనియర్ నాయకులు విలాసాగరం సుదర్శన్ ,కీసర మండల మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా మహిళా కార్యదర్శి ఎన్. హైమా రెడ్డి, నాగారం మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రామక్కపేట రవీందర్ రెడ్డి,వెంకటేశ్ గౌడ్,చందన్ గౌడ్,తేజ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కొలిచెలిమి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**సమాజ అభివృద్ధి కోసం సూర్య పత్రికకు ప్రశంసలు:**

నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి, మేడ్చల్ బీజేపీ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, "సమాజానికి అవసరమైన మార్పు, చైతన్యాన్ని తీసుకురావడంలో సూర్య పత్రిక పాత్ర అపూర్వం. ప్రజల హక్కులను కాపాడడం, వారి ఆకాంక్షల ను నిలబెట్టడంలో ఈ పత్రిక కీలకంగా వ్యవహరిస్తోంది," అని ప్రశంసించారు.

**సమాజ సేవకు దోహదపడే ఆవిష్కరణ:**

సూర్య పత్రిక నూతన క్యాలండర్ సమాజానికి ఆశయాలు, సంకల్పాలు అందించడంలో మైలురాయిగా నిలుస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సూర్య మేడ్చల్ జిల్లా ప్రతినిధి పన్నాల బాల్ రెడ్డి,మేడ్చల్ ఉమ్మడి మండల రిపోర్టర్ గడ్డం శివ కుమార్,షామిర్ పేట ఉమ్మడి మండల రిపోర్టర్ తాటికొండ రవి గౌడ్,కీసర ఉమ్మడి మండల రిపోర్టర్ కర్రె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 23వ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాలెంజ్ కప్ 2025 పోటీలను ప్రారంభించిన శ్రీరాములు అందెల

- స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం
- అందెల శ్రీరాములు యాదవ్



వివేకానంద జిత్ర పటానికి పూటమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పిస్తున్న అందెల

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 12):స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకమని బీజేపీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.ఆదివారం మండలంలోని పెండ్యాల గ్రామంలో నవ భారతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వివేకానంద 23వ రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాలెంజ్ కప్‌ను ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాన్సాన్ పల్లి చౌరస్తా లోని అందకు ముందు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ..

యువత స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, యువత దేశానికి వెన్నుముక వారు సాధించలేనిది ఏదీ లేదు అని స్వామి వివేకానంద మాటలను స్ఫూర్తిగా తీసుకొని లక్ష సాధనలో అంకితభావంతో మనమందరం ముందడుగులు వేయాలని కోరుతూ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, అలాగే అందరికీ ముందస్తు భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహేశ్వరం మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, మండల మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, బిజెపి జిల్లా కార్యదర్శి అయిళ్ళ యాదయ్య గౌడ్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు యాదిష్, మాజీ సర్పంచ్ శంకర్, శ్రీధర్ రెడ్డి, దేశ్యా నాయక్, మనోహర్, మంత్రి ముత్యం, నవ భారతి యూత్ క్లబ్ సభ్యులు మదిలాపురం మహేందర్ రెడ్డి, జైతారం రాజశేఖర్ రెడ్డి, పరమేష్, బిజెపి, బిజెవైఎం నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు గురుకులల్లో మెరుగైన విద్య అందించాలి

- బడుగు బలహీన వర్గాల ప్రజలు గురుకుల పాఠశాలలను వినియోగించుకోవాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



మాట్లాడుతున్న నత్తి మైసయ్య.

మేడిపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 12)ఃపేద విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో మెరుగైన విద్య అందించాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 308వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రాములు, ఉపాధ్యాయురాలు ఝాన్సీ, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ..... రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ బీసీ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు గురుకుల పాఠశాలలు విశేష కృషి చేస్తున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు,కాస్మెటిక్ ఛార్జీలు పెంచడం హర్షనీయమని,ప్రభుత్వమే ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని,త్వరలో జరగబోయే గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షలను తమ పిల్లలను రాయించి,ప్రజలు తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు,గరుగుల యాకయ్య బండారి సాయి ఏ రాజేష్,యేసురాజు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి సంపూర్ణ సహకారం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



ఎమ్మెల్యే సబితారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 12): గ్రామ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రా రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అగర్‌మియాగూడ గ్రామ నాయకులు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి, ఈర్లపల్లి భూపాల్‌రెడ్డి,గ్రామ పెద్దలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 20 లక్షలు, స్మశానవాటికలో విద్యుత్ సౌకర్యం, బోరు మోటారుకు నిధులు మంజూరు చేయాలని సబితారెడ్డిని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి స్మశానవాటికలో విద్యుత్, మోటారు ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు వారు తెలిపారు. వచ్చే బడ్జెట్‌లో సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు వివరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో లిక్కి జంగారెడ్డి, ఈ.వెంకట్‌రెడ్డి, ఏ.పెద్దరాజు, వి.సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# యువన్ స్కూల్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 12): యువన్ స్కూల్ లో వివేకానంద జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ యువన్ స్కూల్ చైర్మన్ తాటి మహేష్, డైరెక్టర్ కం, ప్రిన్సిపల్ తాటి సుజాత, కో డైరెక్టర్ సుమ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ. నేటి విద్యార్థులు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. వివేకానంద బోధనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



వివేకానందుడికి పూలమాలలు వేస్తున్న వక్తలు, ప్రజాప్రతినిధులు ,అధికారులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి 12)ఃస్వామి వివేకానంద బోధనలు యావత్ ప్రపంచంలోని యువతను మేల్కొలుపుతూ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయ పడ్డారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద సేవా సమితి మరియు యువజన సర్వీసుల శాఖల అధ్వర్యంలో ఆదివారం నాడు ఉదయం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు ఉన్న వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి స్వామి బోధనలను, సూక్తులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసుల శాఖా ఇంచార్జీ హన్మంత రావు, వివేకానంద సేవా సమితి బాధ్యులు మాధవరెడ్డి,శ్రీనివాస్, జయదేవు,మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ కుమార్, రాష్ట్ర మాజీ బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, బిజెపి నాయకులు పాండు గౌడ్, నరోత్తం రెడ్డి, ప్యాట శంకర్,మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 12):
ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయని పూర్వ విద్యార్థి, తెలుగు పండిత్ ఉపాధ్యాయుడు కవి బ్రహ్మం చారి తెలిపారు. 20 సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహితులుమోమిన్ పేట్ జనవరి12 మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయని పూర్వ విద్యార్థి అని కవి తెలుగు పండిత్ ఉపాధ్యాయుడు బ్రహ్మాచారి పేర్కొన్నారు. ఆదివారం నాడు మోమిన్ పేట్ మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో 20 సంవత్సరాల కిందట 2004-05 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం నాడు టేకులపల్లి గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.

ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వాళ్లందరూ వచ్చి ఒకరికొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు.

ప్రతి ఒక్కరు 20 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తనకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు అప్పటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ వారికి శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు బ్రహ్మం చారి, సంజీవయ్య, లీల కుమారి, రత్నం, శ్రీనివాస్, ప్రకాశం, పూర్వ విద్యార్థులు నాగేశ్వర్, రమేష్, విఠల్, జగదీశ్వర్, ఆంజనేయులు, రాజు, రత్నం, శ్రీలత, ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.8లక్షల ఎన్ఆర్ఆజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు...

● రోడ్డు నిర్మాణంతో తొలగనున్న సమస్యలు



తాండూరు రూరల్, మేజర్ న్యూస్(జనవరి 12):
తాండూరు మండలం గోనూరు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎన్ఆర్ఆజీఎస్ కింద రూ.8లక్షలు మంజూరు య్యాయి. అట్టి నిధులతో మార్కెట్ కమిటీ డైరెక్టర్ విజయభాస్కర్ రెడ్డి సీసీ రోడ్డు పనులు చేపట్టారు. గ్రామంలోని ఈశ్వరుని దేవాలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు, అదేవిధంగా మజీద్ నుంచి మెయిన్ రోడ్డు వరకు పనులు పూర్తి చేశారు. ఈశ్వర దేవాలయం నుంచి పోచమ్మ దేవాలయం వరకు 800 మీటర్ల దూరం వరకు రోడ్డు నిర్మాణం పూర్తయింది. దీంతో పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న మురుగునీటి కాల్వను సైతం సీసీ బెడ్డు వేసి నిర్మాణం పూర్తి చేశారు. సమస్య తొలగిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతోనే గ్రామంలో అభివృద్ధి పనులు దశల వారీగా పూర్తి చేస్తున్నామని విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.



# ఉదారత చాటుకున్న తుంకి రమేష్



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న తుంకి రమేష్

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 12):
శామీర్‌పేట మండలం మజీద్‌పూర్ గ్రామానికి చెందిన అంతయిపల్లి బాలమ్మ ఇటీవల మరణించడంతో, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏళ్ల మల్లేష్, ఏఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, అబ్బగౌని వీరయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు కుదుముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

● ఎల్లగూడెం ప్రజల హర్షం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 12): మూడు చింతలపల్లి మండలం అద్రాస్ పల్లి నుండి ఎల్లగూడెం గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 1.06 కోట్లు మంజూరయ్యాయి. ఆదివారం మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో టీపీసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్‌ను కలిసి నిధులు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోనె హనుమంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ పత్తి యాదగిరి, నరసింహ ముదిరాజ్, వెంకట్ రమణ రెడ్డి, నాగేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ బీజేపీలో భారీ చేరికలు

పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ ఈటల రాజేందర్



పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఈటల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 12):
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పొరేటర్ పానుగంటి బాబు (టీ.ఆర్.ఎస్) బీజేపీలో చేరారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నేతృత్వంలో బాబుకి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పానుగంటి బాబుతో పాటు మహిళా అధ్యక్షురాలు దనిసెట్టి మాధవి, బీసీ మహిళా అధ్యక్షురాలు రాణి, బీసీ సంఘం అధ్యక్షుడు సంగెపు శ్రీనివాస్, వార్డ్ యువజన అధ్యక్షులు ధనిసెట్టి విశ్వనాథ్, మంచికంటి శేఖర్, ముదిరాజ్ సంఘం నాయకులు సురేష్ ముదిరాజ్, బబ్లు ముదిరాజ్, ఎస్సీ సంఘం నాయకులు అశోక్, శేఖర్, చందు తదితరులతో కలిపి సుమారు 300 మంది కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రూరల్ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రం రెడ్డి, మేడ్చల్ బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, బీజేపీ జవహర్‌నగర్ వెస్ట్ అధ్యక్షుడు కలికోట కమలాకర్, మహేందర్ యాదవ్, రామునాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన ప్రజలను ఆకర్షిస్తోందని, త్వరలో మరింత మంది కాంగ్రెస్ నాయకులు బీజేపీలో చేరతారని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో బీజేపీ శక్తిని పెంచే కీలక ఘట్టంగా ఈ చేరికలు మారుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## యువత వివేకానందున్ని స్ఫూర్తిగా తీసుకొని ఆయన లక్ష్యసాధన కోసం ముందుకు సాగాలి

● బీసీ సంఘం నేత రాజ్ కుమార్ వెల్లడి




తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 12): స్వామి వివేకానం దున్ని స్ఫూర్తిగా తీసుకొని ఆయన లక్ష్యసాధన కోసం ముం దుకు సాగాలని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ పేర్కొన్నారు. వివేకానం దుని జయంతి సందర్భంగా ఆదివారం నాడు తాండూరు పట్టణంలోని శాంత్ మహల్ చౌరస్తాలో ఉన్న వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానం దుడు యువతకు ఆదర్శం అని ఆయన అన్నారు. అపార మేధస్సు తో దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానందున్ని ప్రతిఒక్కరు ఆదర్శం తీసుకోవాలని ఆయన అన్నారు. దేశ సంస్కృతి ని,సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన వివేకానంద,దేశానికి యువతకు స్ఫూర్తి అని రాజ్ కుమార్ కొనియాడారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా మంచి మార్గంలో వెళ్లాలని ఆయన పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని అన్ని చోట్లా ఘనంగా జరుపుకోవడం సంతోషకరమైన విషయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో నేతలు పట్లోళ్ల నర్సింహులు, హిందు ధార్మిక పరిషత్ నాయకులు: బస్వరాజ్, కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో రేపు మకర జ్యోతి దర్శనం, అయ్యప్ప మహాపడి పూజ

● మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్ సహకారంతో అన్ని ఏర్పాట్లు



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 12): తాండూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో రేపు మంగళవారం నాడు అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం తోపాటు మకర జ్యోతి దర్శన సౌభాగ్యం కల్పించనున్నారు. ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది కూడా ఆలయంలో మకర జ్యోతి దర్శనంకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను తాండూరు గీత కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు, మరియు సంగేమ్ గ్రామ మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. సాయంత్రం 5:05 కు మహాపడి పూజ కొనసా గుతుందని, పూజ అనంతరం సాయంత్రం 6:45కు మకర జ్యోతి దివ్యదర్శనం ఉంటుందని ఆయన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అలాగే భక్తులకు అన్నదానం తోపాటు ప్రసాదం కూడ అందించనున్నట్లు వారు వెల్లడించారు. ఈ పూజ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని దాత ఐన మేఘనాథ్ గౌడ్ కోరారు.

## స్వామి వివేకానంద అడుగుజాడల్లో పయనించాలి

● మాజీ సర్పంచ్ జాం రవి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 12):
స్వామి వివేకానంద 162వ జయంతి ని శుక్రవారం మూడు చింతలపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జాం రవి మాట్లాడు తూ... స్వామి వివేకానంద జీవిత సందేశాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలి, అని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద చిత్రపటా నికి పూలమాల వేసి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వంగా వెంకటరమ ణ రెడ్డి, తూము వేణుగోపాల్, వంగా భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై పోరాటంలో బిజెపి శ్రేణులు ముందుండాలి

## జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 12): ప్రజాసమస్యలపై పోరాటంలో భారతీయ జనతాపార్టీ శ్రేణులంతా ముందుండి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు, బీజెపి రాష్ట్ర నేత తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కమీటిలన్ని రాబోవు స్థానిక ఎన్నికల్లో బిజెపి మద్ధతు అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కృషిచేయాలని ఆయన పేర్కొన్నారు. బిజెపి ఆమనగల్లు మున్సిపాలిటి అధ్యక్షులుగా ఎన్నికైన కర్నాటి విక్రమ్‌రెడ్డి, బిజెపి నాగర్‌కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఆమనగల్లు మున్సిపాలిటి 15వ వార్డు కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్‌లు స్థానిక నాయకులతో కలిసి జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ బిజెపి మున్సిపాలిటి నూతన అధ్యక్షులుగా ఎంపికైన విక్రమ్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన చెక్కల లక్ష్మణ్‌లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి బిజెపి బలోపేతంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని, కేంద్రంలోని నరేంద్రమోది ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని సూచించారు. అనంతరం కౌన్సిల్ సభ్యులు లక్ష్మణ్ మాట్లాడుతూ తమపై ఉంచిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తామని తెలిపారు. ఈమ ఎన్నికకు సహకరించిన జాతీయ బీసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బీజెపి జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్, నాగర్‌కర్నూలు జిల్లా ప్రధానకార్యదర్శి రాఘవేందర్, నాగర్‌కర్నూల్ బీజేవైఎం కో-కన్వీనర్ రవిరాథాడ్, నాయకులు శేఖర్, జంగం వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నాం

★ మండల అద్యక్షుడు చీరాల రమేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్ ★ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 12) : ఆరు గ్యారంటీలను అమలు చేయమని అడిగినందుకు భువనగిరి బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం పిరికిపందల చర్య అని బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని దండేట్కర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గూండాయిజం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల హామీల్లో రూ.15వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పుడు రూ.12 వేలకు ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. రుణమాఫీ ఇప్పటి వరకు 30 శాతమే చేసినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించి పోలీసులతోనే తన పాలన నడిపిస్తున్నారని ఆరోపించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పడానికి పార్టీ శ్రేణులు సిద్దంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు నర్సింగ్ వెంకటేష్ గౌడ్, చిందం రఘుపతి, నూతనగంటి శేఖర్, యువజన విభాగం



మండల అద్యక్షుడు వనపర్తి బద్రినాథ్ గుప్తా, గంట విజయ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్‌లు జంబుల కిషన్ రెడ్డి, నారి యాదయ్య, ఎండీ జానీపాషా, వెంకటేష్, శేఖర్ గౌడ్, భిక్షపతి, ప్రకాష్ రెడ్డి, మహేందర్ యాదవ్, చిందం జంగయ్య, విద్యార్థి విభాగం నాయకులు బొట్టు ప్రవీణ్, ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వామి వివేకానంద మార్గంలో నడవాలి : మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 12): యువత స్మామి వివేకనంద మార్గంలో నడవాలని మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి అన్నారు. వివేకనందుడి 162 వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని కొత్తగూడ బీజేపీ బూత్ కమిటీల అధ్యక్షులు ఎలిమినేటి వినోద్ గౌడ్, పసులకాడి చెన్న కృష్ణ ఆధ్వర్యంలో కొత్తగూడ చౌరస్తాలో స్వామిజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ...యువత నిర్ధిష్టమైన లక్ష్యం దిశగా ముందుకు సాగాలని, సమాజం నాకు ఏమి ఇచ్చిందని కాకుండా సమాజం కోసం మనం ఏంచేశామని ప్రశ్నించుకోవాలని సూచించారు. దేశ భవిషత్ యువత చేతుల్లోనే ఉందని, స్వామిజీ యువత కు చూపిన దార్శనికత ఎంతో గొప్పదని అన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కంద డి శ్రీరాములు మాట్లాడుతూ... యువత ప్రాశ్చ్యాత సంస్కృతులను దూరంగా ఉండాలని చూచించారు. కార్యక్రమంలో నాయకులు బొక్క సత్యనారాయణ రెడ్డి, కృష్ణ గౌడ్, తాళ్ళ నరేందర్, సామ అరవింద్‌రెడ్డి, మెరుగు మహేందర్, మక్తాల అరవింద్, మెరుగు సాయికిరణ్, మునీశ్వర్‌రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రావిచెట్టుపరమేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



★ఏబీవీపీ కందుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో స్వామి వివేకానంద 162 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏబీవీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కందడి శ్రీరాములు పాల్గొని వివేకనందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... వివేకనందుని స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని, దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని అన్నారు. దేశానికి ఆదర్శంగా నిలవాల్సిన యువత డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలు బానిసలు అవుతున్నారని ఆవేదన చెందారు. గ్రామాలలో గంజాయి, డ్రగ్స్ చేరుతున్నాయని, వాటి మన భవిష్యత్ అంధకారంలోకి నెట్టబడుతుందని అన్నారు. రాష్ట్రంలో విద్యవ్యవస్థపై చిత్తశుద్ధి లేదని, ఏబీవీపీ ఆధ్వర్యంలో డ్రగ్స్ ఫ్రీ క్యాంపన్, ఫ్రీ సొసైటీ కోసం ఖేల్ కుంబ్ కార్యక్రమాన్ని తీసుకవచ్చి యువత ను, విద్యార్థులను శారీరక, మానసికంగా దృఢపరిచేలా క్రీఢాకార్యక్రమాలు ఈ నెల 23 నుండి 30 వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ డిల్లీ బాను, ప్రసాద్,జాయింట్ సెక్రటరీ నర్సింహ, జిల్లా హస్టల్ కో కన్వీనర్ జ్యోతి ప్రసాద్, వెంకట్‌రెడ్డి, ఆనేగౌని దామోదర్ గౌడ్, ఎగ్గిడి అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బద్రినాథ్ గుప్తాకు ఘన సన్మానం

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 12) : ఇటీవల ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా నియమితులైన వనపర్తి బద్రినాథ్ గుప్తాను లింగంపల్లి మాజీ ఉపసర్పంచ్ కసరమోని మహేందర్ యాదవ్ ఆదివారం శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని మహేందర్ యాదవ్ ఆకాంక్షించారు.



# క్రీడాకారిని భవాని అభినందించిన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 12); క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. ఆదివారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నివాసంలో క్రీడాకారిని భవాని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల గచ్చిబౌలి స్టేడియంలో 4, 5 తేదీలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ 5కె రన్ నిర్వహించగా. చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఏం. భవాని 5కె రన్ లో ద్వితీయ స్థానం 400 మీటర్ల రన్ లో ద్వితీయ స్థానం, 800 మీటర్ల రెండులో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ లో నివసిస్తున్న ఏం భవాని గారిని రాష్ట ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలుసుకొని క్రీడాకారి భవాని అని శాలవాలతో సత్కరించి అభినందించారు . ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ భవానివిజయం ఇతరులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని కొనియాడారు. వయస్సుతో సంబంధం లేకుండా లక్ష్యాలను సాధించడానికి ఇలాంటివారిని చూసి నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రతినిధి గోపాల్ ముదిరాజ్. సందీప్ ముదిరాజ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పాశం చంద్రమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబ సభ్యులు



గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 12). పాశం చంద్రమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు కర్ణాటకలోని గోకర్ణ లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాశం చంద్రమ్మ కుమారుడు పాశం కుమార్ యాదవ్ మాట్లాడుతూ తమ తల్లి గారి వర్ధంతి సందర్భంగా ఏదో ఒక మంచి పని చేయాలని సంకల్పంతో ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని కుటుంబ సభ్యులం నిర్ణయం తీసుకున్నామని అన్నారు . . అదేవిధంగా గోకర్ణ దేవాలయ ప్రాంగణంలో ఈ యొక్క అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రతి సంవత్సరం పేద ప్రజలకు తమ తల్లి గారి పేరు మీద అన్నదాన కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పాశం.బలరాజ్ యాదవ్ ,పాశం.జై వీర్ యాదవ్ ,పాశం.ప్రేమ్ రాజ్ యాదవ్ ,పాశం.చైతన్య యాదవ్,పాశం.విరాజ్ యాదవ్, బండ.కృష్ణ యాదవ్ ,కడప.లక్ష్మణ్ యాదవ్ ,నారెడ్డి.బలనరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 12):స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం మామిడి పల్లిలోని స్వామి వివేకానంద చౌరస్తాలో గల స్వామి వివేకానంద విగ్రహానికి అలంకరించి లిక్కి విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోట్ల ప్రసాద్,బి రాఘవేందర్ గౌడ్, జి కృష్ణా యాదవ్, విగ్నేష్ , బంటు, విజయభాస్కర్, కే వెంకటేష్, పి ప్రవీణ్, ఈరంకి మహేందర్, జి ప్రవీణ్, ఇ కార్తీక్, ఇ శ్రవణ్, శ్రీమంతుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో

దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 12)ః దోమ -తిమ్మాయిపల్లి ఎస్ జి గార్డెన్ లో 1996-97 బ్యాచ్ పదవతరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరిగింది. ముప్పై ఏళ్ళ కిందట దోమ జిల్లా పరిషత్ పాఠశాల లో కలిసి చదువుకున్న విద్యార్థి విద్యార్థునులు తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయ వర్గం తో ఏర్పాటు చేసుకున్న ఈవెంట్‌లో వారి పాఠశాల లో చదివిన రోజుల తీపి స్మృతులు ప్రస్తుతం వారి జీవన పరిస్థితులు ఒకరికొకరు పంచుకొన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు సైతం అప్పట్లో పాఠశాల బోధన తదితర పరిస్థితులు తమ విద్యార్థులకు తెలిపారు. భవిష్యత్తు అనేది ముళ్లతో కూడుకున్నది అని కష్టం ఫలితం పొందాలంటే ప్రతి రోజు పనిలో ఉండాల్సిందే అని ఇంచార్జి విద్యాధికారి శశిధర్ పలువురు విశ్రాంత ఉపాధ్యాయులు, శేషయ్య బుచ్చిరెడ్డి, మల్లయ్య, బుర్రనోద్దీన్ ప్రమోద్ కుమార్ రెడ్డి, మహేందర్ లు పాల్గొన్నారు.

**తీపి గుర్తులతో ఆహ్లాదం.. కె.రాజిరెడ్డి**

విద్యార్థి దశ తీపి గుర్తులు విరామ సమయంలో ఆహ్లాదా న్ని పంచుతాయి అని దోమ సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి అన్నారు. పూర్వ విద్యార్థుల ఆహ్వానం మేరకు వెళ్లి సమ్మేళనం జరుపుకుంటున్న పూర్వ విద్యార్థి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థుల ఈవెంట్ నిర్వాహకులు దోమ బిఆరెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, బొంపల్లి మాజీ ఎంపిటిసి ఆర్ రాములు ,కోర్ట్ ఉద్యోగి మహిపాల్ గౌడ్,రాఘవందర్ రావు, సంతోష్,శేఖర్, రాకొండ మాజీ ఉపసర్పంచ్ కొత్త జంగయ్య, పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.శాలువా మెమంటోపూల మాలలతో ఉపాధ్యాయ వర్గాన్ని సత్కరించారు. పూర్వ విద్యార్థులందరు మెమంటోలు అందుకున్నారు.



# మేడ్చల్ పురపాలక సంఘం బీజేపీ అధ్యక్షురాలిగా జల్లి శైలజహరినాథ్

- గతంలో మేడ్చల్ మండల జడ్పీటీసీగా సేవలందించిన జెల్లి శైలజహరినాథ్
- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలిగా పేరు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 12) : మేడ్చల్ పురపాలక సంఘం బీజేపీ అధ్యక్షురాలుగా మాజీ జడ్పీటీసీ, ప్రజల మన్నన కలిగిన నాయకురాలు జల్లి శైలజహరినాథ్ ను బీజేపీ ఎన్నికల ఇంచార్జి మురళీధర్ గౌడ్ ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి కట్టబెట్టిన పెద్దలకు, అందుకు సహకరించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీకి సేవ చేయడానికి అప్పగించిన ఈ బాధ్యత పదవిగా భావించకుండా భాధ్యతగా భావించి మేడ్చల్ పురపాలక సంఘంను మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో మేడ్చల్ పురపాలక సంఘంను పార్టీలో అగ్రస్థానంలో నిలుపుతానని తెలిపారు. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

# యువత వివేకానంద జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు



వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 12)ః నేటి యువత స్వామి వివేకానంద జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బిజెపి ప్రాంతీయ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యావత్ భారత దేశ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. ఆయన చెప్పిన నీతి సూక్తులు ప్రపంచ దేశాలలో ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకట్రామిరెడ్డి, దిశా కమిటీ మెంబర్ జానకిరామ్ చౌహాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చంద్రలింగం, ప్రధాన కార్యదర్శి హనుమంతు, సందని బిచ్చన్న, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు చలివేంద్రం మహేష్, మండల ఉపాధ్యక్షులు పెరుమాల వెంకటేష్, ప్రవీణ్, పోమాల నరేష్, ధనుంజయ్, వడ్డే మల్లేష్, పుట్టపహాడ్ మల్లేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శివరామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

విరాళం అందిస్తున్న శ్రీనివాస్ గౌడ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 12)ః కుల్కచర్ల మండల పరిధిలోని ఘణపూర్‌గ్రామంలో నిర్మిస్తున్న శివరామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి జె సి ఐ ఫౌండేషన్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు రూ. 51వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... ఆధ్యాత్మిక తోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ప్రతి ఒక్క హిందూ మేలుకోవాలి హిందు ధార్మిక దేవాలయాలని పరిరక్షించినప్పుడే మన సంస్కృతి సాంప్రదాయాలు ముందుకు సాగుతాయి మన భావి తరాలకు అందించే విధంగా ఉంటాయని కొనియాడారు. గోశాల, శివాలయ నిర్మాణం ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి వేణుగోపాల్ గౌడ్, పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్, గ్రామస్తులు రాఘవేంద్ర చారి, వెంకటయ్య, శేఖర్ గౌడ్, రాములు, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాగారం 15వ వార్డు ముగ్గుల పోటీలు

# మహిళల సృజనాత్మకతకు పెద్ద పీట

- సంక్రాంతి పండుగ సంప్రదాయాలకు
- ప్రతీకగా నిలుస్తుంది
- కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి




కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 12):సంక్రాంతి సందర్భంగా నాగారం మున్సిపాలిటీ 15వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి మరియు మాజీ ఎంపీపీ మాదిరెడ్డి స్వప్న గార్ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ.5000, రెండవ బహుమతి రూ.3000, మూడవ బహుమతి రూ.1500 అందజేయగా, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 114 మంది మహిళలకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందికి కూడా ప్రత్యేకంగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎన్.జీ.కె మూర్తి, వెంకటరమణ, జస్వంత్ సింగ్, సుధాకర్, ప్రభాకర్, ప్రవీణ్, వెంకట్, నవీన్, అంజిరెడ్డి తదితరులు హాజరయ్యారు.ముగ్గుల పోటీల ద్వారా మహిళలు తమ సృజనాత్మకతను ప్రదర్శించడమే కాకుండా, సంప్రదాయాలను కొనసాగించే ఉత్సాహాన్ని ప్రదర్శించారు. కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, “ఇలాంటి కార్యక్రమాలు మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో, వారిని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది” అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, చిన్నారులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని, పండుగ సందడి నెలకొల్పారు.





# స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి

- వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు.



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 12)ః స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 126వ జయంతి సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి వారిని స్మరించుకున్నారు. యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో వారి ఆశయాలను ముందుకు కొనసాగిస్తే భారత్ బంగారు బావితరం యువతరానిదేనన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీకాంత్ రెడ్డి, యువ నాయకులు జనార్ధన్, శ్రీనివాస్, మొల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

▶▶ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ ▶▶ చెన్నారెడ్డి గూడలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు ప్రారంభం





మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 12) : అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. ఆదివారం మండలంలోని చెన్నారెడ్డి గూడ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను మాజీ జడ్పిటిసి, సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ.. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేరుకు గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి క్రీడాసామాగ్రిని అందివ్వడంలో అప్పటి ప్రభుత్వం విఫలమైందన్నారు. కోట్ల రూపాయలు క్రీడా మైదానాల పేరుతో ఖర్చు చేసి గ్రామీణ స్థాయి యువతకు ఉపయోగం లేకుండా పోయిందన్నారు. గ్రామాల్లో అనేకమంది నైపుణ్యం కలిగిన యువత ఉన్నారని, వారికి గత ప్రభుత్వం నుంచి కనీస ప్రోత్సాహం లేక వెనకబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా గ్రామీణ క్రీడాకారులకు గ్రామాలలో అన్ని సౌకర్యాలు కల్పించి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. జగన్, మండల కార్యదర్శి ఆర్ స్వామి, జర్నలిస్టు జెనిగె పాండు, నాయకులు ప్రహ్లాద్, కిషన్, ప్రజాసంఘాల నాయకులు వెంకటేష్, చంద్రయ్య, పాండు, గ్యార పాండు, మోతీలాల్, సురేష్, కృష్ణ, సుధాకర్, ప్రవీణ్, వినోద్, రవి, జంగయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

★ క్రీడలు స్నేహభావాన్ని పెంపొదిస్తాయి : సీఐ మధు

క్రీడలు స్నేహభావాన్ని పెంపొదిస్తాయని మంచాల సీఐ మధు అన్నారు. ఆదివారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును సీఐ మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత గంజాయి, డ్రగ్స్‌లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక మానసిక, ఆరోగ్యానికి దోహదపడతాయన్నారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, ఎస్ఐ లాలయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. జగన్, జిల్లా ఉపాధ్యక్షులు మార బుగ్గరాములు, మండల కార్యదర్శి ఆర్ స్వామి, మాజీ కో ఆప్షన్ సభ్యులు యూసఫ్ అలీ, సీపీఎం మండల నాయకులు గోపాల్, గ్రామ శాఖ కార్యదర్శి డాక్టర్ కొండిగారి బుచ్చయ్య, నాయకులు రవి, అంజయ్య, అశోక్, అడ్వకేట్ మంకు మురళి, రాజు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# లక్షడప్పులు, వెయ్యి గొంతుల సభను జయప్రదం చేయాలి

▶▶ మాదిగ జేఏసీ నియోజకవర్గ అద్యక్షుడు కంబాలపల్లి భాస్కర్

▶▶ ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షుడు పల్లాటి సుధాకర్



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 12) : ఎస్సీ వర్గీకరణ అమలుకై వచ్చే నెల 7న హైదరాబద్‌లో జరిగే లక్షడప్పులు, వెయ్యి గొంతుల సభను జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ నియోజకవర్గ అద్యక్షుడు కంబాలపల్లి భాస్కర్, ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షుడు పల్లాటి సుధాకర్ పిలునిచ్చారు. ఆదివారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో మాదిగలను చైతన్య పరిచేందుకు ఎస్సీ వాడలో డప్పు కొట్టి సభకు రావాలని ప్రచారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. వచ్చే నెల (ఫిబ్రవరి) 7న హైదరాబద్‌లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే లక్షడప్పులు, వెయ్యి గొంతుల సభను జయప్రదం చేసేందుకు మండలం నుండి పెద్ద ఎత్తున మాదిగ కుటుంబాలతో ప్రతి ఒక్కరూ డప్పు చేతబట్టి హైదరాబాద్ నగరానికి చేరుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 7న నింగి నేల దద్దరిలేలా మాదిగల గుండె చప్పుడు వినిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు స్టాలిన్, దంచుక భిక్షపతి, యాదయ్య, రాజు, చంద్రయ్య పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానందుని జయంతి వేడుకలు



జిల్లెడ్ చౌదరిగూడెం, జనవరి 12, (మేజర్ న్యూస్):స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆదివారం నాడు స్వామి వివేకానంద 162వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బిజెపి జిల్లా పార్టీ నాయకులు, పెద్ద ఎల్కిచర్ల మాజీ సర్పంచ్ కమ్మరి భూపాల చారి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బోయ కుర్మయ్య ఆధ్వరంలో మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానందున్ని ఆదర్శనంగా తీసుకోని ఆయన ఆశయాలు సమాజంలో చైతన్య స్ఫూర్తిగా నిలిచేలా కృషి చేయాలని అన్నారు. ప్రజలను చైతన్యం చేయడంతో పాటు యువతలో దేశభక్తిని పెంపొందించి, పోరాటపటిమను నింపిన మహనీయులు స్వామి వివేకానంద అని వారు కొనియాడారు. స్వామి వివేకానంద శ్రీ రామకృష్ణ పరమహంస అనుచరుడిగా ఆధ్యాత్మికతను ప్రాచుర్యంలోకి తెచ్చారని,హిందూ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించడంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. 1893లో అమెరికాలోని వరల్డ్ పార్లమెంట్ ఆఫ్ రిలీజన్స్ సమావేశంలో "సోదరి సోదరీమణులారా" అంటూ ప్రారంభించిన ఆయన ప్రసంగం ప్రపంచాన్ని ఆకట్టుకుందని, హిందూ ధర్మం, సర్వమత సమానత్వం, సాంస్కృతిక గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేయడంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్ట లేనిదని కొనియాడారు. 1897లో రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠం స్థాపించి ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవను ప్రోత్సహించారని విద్య, వైద్య సేవలు, పేదల సహాయం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టారని పేర్కొన్నారు. భారతీయ యువతలో దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సేవాభావాన్ని కలిగించి,కులవ్యవస్థ వ్యతిరేకంగా, సమానత్వం కోసం పనిచేచేసిన మహనీయులని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శమూర్తి నిలిచిన గొప్ప వ్యక్తిగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కందూరు మనోహర్ రెడ్డి, మాగనోళ్ల అనిల్ కుమార్, కుమారస్వామి, గొల్ల రాజు, రామ్ లక్ష్మణ్, దత్తత్రి, మంగలి ఆంజనేయులు, రాము, హరీష్, వెంకటేష్, మహదేవ్, భాను, రాజు, సింహాద్రి, అంజి,చింటు,శివ,అరుణ్ ఆయా యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

## ఎస్సై సైదులు, డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్





కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 12): క్రీడలు స్నేహభావంతో పాటు, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని ఎస్సై సైదులు, డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్ అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఆదివారం కొత్తూర్ గ్రామ పంచాయతీ గఫూర్‌నగర్‌లో క్రికెట్ లీగ్ సీజన్-2 ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ…యువత చెడు మార్గంలో వెళ్ళకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెరుగు రాజు, నిరంజన్, దయానంద్, బాబు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

★కొత్తూర్‌లో కేపీఎస్ సీజన్-5ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో పల్లె కృష్ణ గౌడ్, మండల కృష్ణ, తోకల శ్రీనివాస్ గౌడ్, దయ్యాల శ్రీనివాస్, పాశం శ్రీనివాస్, పల్లె సతీష్ గౌడ్, ఆర్గనైజర్స్ దయ్యాల రాజు, లకుమల్ల కుమార్, యువత పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద162వ జయంతి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 12): జిల్లెల గూడ వివేకానంద చౌరస్తాలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సరూర్నగర్ మండలం ఎంపీపీ జడ్పీటీసీ జిల్లెల గూడ గ్రామ ఎంపీటీసీ కలిసి జిల్లెల గూడ క్రాస్ రోడ్ లో నెలకొల్పిన స్వామి వివేకానంద విగ్రహం ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో తిరిగి ఇప్పుడు మాజీ ఎంపీటీసీ 16వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ సొంత ఖర్చులతో స్వామి వివేకనంద విగ్రహానికి రంగులు వేయించి ఇతర పనులు చేయడం జరిగింది. స్టీల్ రైలింగ్ స్టీల్ మెట్లు కార్పొరేటర్ సిద్ధాల లాడ్స్ బీరప్ప సొంత ఖర్చులతో నిర్మాణం చేశారు. ఆదివారం పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు నేతలు కలిసి వివేకానంద క్రాస్ రోడ్డు లోన్ను స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్లు టెంపుల్ డైరెక్టర్లు కాంటెస్ట్ కార్పొరేటర్లు మహిళా నాయకులు పాల్గొన్నారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వారి విద్యార్థులచే మన భారత దేశభక్తి సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

# బిఆర్ఎస్ కార్యాలయం పై దాడి కాంగ్రెస్ దాడుల సంస్కృతికి నిదర్శనం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు దాడి చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్‌గుప్తా అన్నారు. దాడులు చేసేది కాంగ్రెస్ పార్టీయే ఆ తర్వాత బిఆర్ఎస్ నాయకులను అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురి చేయాలను కోవడం కూడా కాంగ్రెస్ పార్టీ దాడుల దౌర్జన్యాల సంస్కృతికి నిదర్శనమన్నారు. ఆదివారం ఉదయం బిఆర్ఎస్ నాయకులను అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం సమంజసం కాదన్నారు. ఈ సందర్భంగా చింతల రవికుమార్‌గుప్తా వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ వద్ద మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారే మా కార్యాలయాలపై దాడులు చేస్తారు అనంతరం తమనే అరెస్టులు చేస్తారా అంటు మండి పడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలను మభ్య పెట్టడానికి ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ పార్టీ పాల్పడుతుందని ఎద్దేవా చేశారు.

# 7వ తేదీ శుక్రవారం రోజు లక్ష డప్పులు... వెయ్యి గొంతులు మోగాలి : పంగ ప్రణయ్ మాదిగ




**కీసర, మేజర్ న్యూస్ (జనవరి 12) :**వచ్చే నెల ఏడవ తేదీ శుక్రవారం రోజు కీసరలో లక్ష డప్పులు... వెయ్యి గొంతులు మోగేలా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ కోరారు. ఈ కార్యక్రమాన్ని మండల నాయకుడు జగన్ ఏర్పాటు చేయగా కర్రే గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ మాట్లాడుతూ ముప్పై సంవత్సరాల పోరాటం మంద కృష్ణ మాదిగ అన్న నాయకత్వంలో జరిగిందని ఆ పోరాట ఫలితమే సుప్రీం కోర్ట్ వర్గీకరణ సామజిక న్యాయమని, రాష్ట్రాలు వర్గీకరణ చేసుకునే హక్కు ఉందని తీర్పు ఇచ్చిందని ఇందుకు కొంత మంది స్వార్థపరులు వర్గీకరణ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని దాన్ని కుట్రలు తిప్పి కొట్టేలా ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జనవరి 27న మండల కేంద్రంలో జరిగే జిల్లా సన్నాహక సదస్సును, ఫిబ్రవరి 7వ తేదీన శుక్రవారం జరిగే లక్ష డప్పులు... వెయ్యి గొంతులు మోగాలని ఏర్పాటు చేసే సదస్సులను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ము సుదర్శన్, తుడుం యాదగిరి, తుడుం శ్రీనివాస్, బక్కని కుమార్, చినింగని బాల్ రాజ్, శీలం మల్లేష్, తాళ్ల కిరణ్, కానుకుంట్ల శ్యాం కుమార్, బంటు శ్రీనివాస్, కట్ట శంకరయ్య, కె. సంతోష్, చినింగని ఆనంద్ రావు, పార్నంది వేణు గోపాల్, రామారాం రమేష్, తుడుం భరత్, శీలం ఉపేందర్, దానోళ్ళ సాయి కుమార్ పలువురు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా రాజు నాయక్



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 12): బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా రాజు నాయక్ ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా నాపై నమ్మకంతో బాధ్యత ఉంచిన, భారత ప్రభుత్వ విప్,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి, జిల్లా పార్టీ అధ్యక్షుడు కోకట్ మాధవ రెడ్డికి, జిల్లా ఎన్నికల అధికారి పేరాల శేఖర్ జి కి, నియోజక వర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ సభ్యుడు వడ్ల నందుకి జిల్లా ముఖ్య నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు.

## ఐనాపూర్ గ్రామంలో వివేకానంద జయంతి



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 12): దోమ మండలపరిధిలోని ఐనాపూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని జరుపుకున్న గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు మేకల గోవర్ధన్ ముదిరాజ్, గ్రామ యువకులు వెంకట్ రాములు, దిలీప్ కుమార్, ప్యాట అశోక్ కుమార్,విజయ భాస్కర్, ప్యాట సంతోష్, అవుశని నర్సింలు, బుసని వెంకటయ్య, నల్ల మహేం దర్, దోమ నర్సింలు తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వివేకానందుని ఆశయాలు కొనసాగించాలి

**● కె.రాజిరెడ్డి**



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 12): యువత వివేకానందుని ఆశయాలు కొనసాగించాలి అని సర్పంచుల సంగం నాయకులు కె.రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదివారం వివేకానంద జయంతి సందర్భంగా అయన నివాళులు అర్పించి అయన ఆశయాలను నెమరు వేసుకున్నారు. సమ నవ సమాజ స్థాపనకు ముక్యంగా యువత నడుము బిగించి అన్యాయాన్ని ఏదిరించాలి అన్నారు. చదువుకున్న యువత నిజాన్ని గ్రహించాలి నిరక్ష రాస్యులకు అండగా నిలుస్తూ స్వయం ఉపాధి పై ద్రుష్టి సారించి తమ ప్రావీణ్యం ను చూపించే విదంగా కృషి చేయాలి యువత స్వషక్తి గా ఆలోచించాలి యుద్ధం తో సాదించలేనిది బుద్ది తో సాధిస్తామన్నా వివేకుని సూత్రం పాటించాలని అన్నారు.

## యువత మంచి మార్గంలో నడవాలి

**● ధారూర్ సిఐ రఘురాములు**



బహుమతులు అందజేస్తున్న సీఐ రఘురాములు

ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 12):
యువత మహనీయుల మంచి మార్గంలో నడవాలని సిఐ రఘురాములు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో 162 వ వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానంద విగ్రహానికి మాలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత వివేకానందుని అడుగుజాడల్లో నడుచుకోవాలి అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. వివేకానంద జయంతి సందర్భంగా గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 22 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షుడు కే.వేణుగోపాల్ రెడ్డి. ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాల్ మొహమ్మద్.రిటైర్డ్ ఎస్ఐ శివకుమార్, వివేకానంద కమిటీ అధ్యక్షుడు వగ్గని శ్రీశైలం,అధ్యక్షుడు బి. మణికంఠ రెడ్డి, కమిటీ సభ్యులు కానేంగారి శ్రీనివాస్, నరేష్ వీరన్న ,నరేష్, నాగరాజు, వీరు, నవీన్, చారి,మహేష్, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షులుగా మాజీ సర్పంచ్ శివకుమార్



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 12): మండల భాజపా అధ్యక్షులుగా దేవనూర్ మాజీ సర్పంచ్ యువ నాయకులు ఆకుల శివకుమార్ ఎన్నికయ్యారు. రాష్ట్ర పార్టీ నియమించిన ఎన్నికల జిల్లా ఇంఛార్జి ఆదివారం మారుమూల గ్రామ ప్రాంతానికి చెందిన శివ కుమార్ మండల అధ్యక్షునిగా ఎంపిక కావడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనిచేసే వాళ్లకు గుర్తింపు ఉంటుందని రుజువైందని పలువురు అభిప్రాయపడుతున్నారు, దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి,మచ్చలేని పరిపాలనను చూసి ఆకర్షితులై పార్టీ లో చేరి నీతి,నిజాయితీగా కష్టపడి లోక్ సభ ఎన్నికలలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కోసం పార్టీ అభివృద్ధికి పనిచేయటం జరిగింది అన్నారు. మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో పార్టీ బాధ్యతలు తీసుకుని పార్టీని విజయపథంలో నడిపించటం జరిగింది .పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసె దిశగా పార్టీ సభ్యత్వాలను అత్యదికంగా చేసి జిల్లాలో చేపట్టి తన సమర్ధతను నిరూపించు కోవటం జరిగింది.పార్టీ కోసం నిరంతరం నిస్వార్ధంగా కష్టపడటాన్ని గుర్తించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వం మండల అధ్యక్షులుగా నియమించి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా దేవనూర్ మాజీ సర్పంచ్ శివ కుమార్ మాట్లాడుతూ భాజపా మండల అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర నాయకత్వానికి,జిల్లా నాయకత్వానికి,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,జిల్లా కార్యదర్శి యు రమేష్ కుమార్,నాకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు,తనపై పార్టీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని,పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## కుషాయిగూడ రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కీసర,మేజర్ న్యూస్(జనవరి,12):
నాగారం మున్సిపల్ పరిధిలోని జి.ఎస్.ఎస్. ఆర్ ఫంక్షన్ హాల్‌లో రెడ్డి బంధు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మె ల్యే భేతి సుభాష్ రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, కౌకుట్ల కృష్ణారెడ్డి, రామక్కపేట రవీందర్ రెడ్డి,రాష్ట్ర, జిల్లా,రెడ్డి బంధు సోదరులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెడ్డిల ఐక్యత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాగారం, కుషాయి గూడ ప్రాంతాల రెడ్డి బంధువులు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 12):
దోమ మండల కేంద్రంలో గ్రామ యువకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మహేష్, సాయి ,హరీష్, అభినయ్, మంజునాథ్ శివకుమార్ ,సిద్దు, మనోజ్ ,శశి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 12): కుల్కచర్ల మండల కేంద్రంలో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. యువత జాతీయ విలువలు కలిగిన పౌరులుగా, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా జీవన విధానాన్ని కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**● టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,

మేజర్ న్యూస్ (జనవరి 12):



తెలంగాణ ప్రజలందరికీ మకర సంక్రాంతి పండుగ శుభా కాంక్షలు తెలుపుతూ టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు.ఈ పండుగ మన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఆనందం, శాంతి, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించిన ఆయన, రైతుల శ్రమకు గౌరవం తెలిపే సంక్రాంతి పండుగ కుటుంబ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి, సమృద్ధిని తీసుకురావాలని ఆయన అభిలాషించారు.

## ఘనంగా ప్రారంభమైన చిలుకూరు భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు



మొయినాబాద్ మేజర్ న్యూస్ : బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లికార్జున స్వామి కళ్యాణం ,ఎల్లమ్మ కళ్యాణం, శివసత్తులతో అగ్ని గుండాలు, బోనాలు సమర్పించుట. ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి , మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత లభిస్తుందని కేఎస్ రత్నం అన్నారు ఆలయ కమిటీ అధ్యక్షుడు శృంగేరి మల్లేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని తద్వారా స్వామివారి ఆశీర్వాదం పొందుతారని ఆయన అన్నారు బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలకుండా అన్ని సౌకర్యాలు చేశామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అన్న వితరణ దాత,చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి, ప్రియ శిష్యుడు పవన్ కుమార్ ,





దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడు సుభాష్ గౌడ్ , ఆలయ కమిటీ కార్యదర్శి గుణాల గోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆంధ్రూ, మండల కురుమ సంఘం అధ్యక్షుడు దర్గా నరేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి పతకాల అమలు గురించి అవగాహన కార్యక్రమం



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జనవరి 12): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, భూమిలేని నిరుపేదలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, ఇంద్రమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పతకాలు అమలు జనవరి 26 తారీకు నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టినున్నది నీ కార్పొరేషన్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రవేశపెట్టిన పతకాల అమలు గురించి 16వ తారీకు నుండి 25 తేదీ వరకు గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలో కార్పొరేషన్ వార్డుల్లో అర్హులైన లబ్ధిదారుల ను ఎంపిక ప్రక్రియ చేపట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడమైనదినీ మేయర్ పారిజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కార్పొరేషన్ 32 కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# భవనంపై నుండి పడి వలస కూలి మృతి...



మొయినాబాద్ మేజర్ న్యూస్ : భార్య పిల్లలను వదిలి బతుకుతెరువు కోసం వలస వచ్చిన ఒక కూలి సెంట్రింగ్ డబ్బులు సరిచేస్తూ భవనం రెండవ అంతస్తు పై నుండి జారిపడి మృతి చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రం సహస్ర జిల్లా మురళి బసంతపూర్ గ్రామానికి చెందిన సురేందర్ ఠాకూర్(48) అతని తమ్ముడు రాజేష్ ఠాగూర్ వారి భార్యా పిల్లలను బీహార్ రాష్ట్రంలోనే వదిలేసి రెండు నెలల క్రితం బతుకుదెరువు కోసం మొయినాబాద్ మండలానికి వలస వచ్చారు వారు అజిత్ నగర్ గ్రామ సమీపంలోని విద్యా జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఓ షెడ్డులో ఉంటూ కనకమామిడి రెవెన్యూ పరిధిలోని ఓ ప్రైవేట్ వెంచర్ లో నిర్మిస్తున్నా భవనంలో కొన్ని రోజులుగా సెంట్రింగ్ పని చేస్తున్నాడు అదే మాదిరిగా ఆదివారం ఉదయం ఏడు గంటలకే అన్నదమ్ములు ఇద్దరు పనికి వెళ్లారు ఉదయం 8 :40 నిమిషాలకు భవనం రెండో అంతస్తులో సెంట్రింగ్ డబ్బా సరి చేస్తూ ఉండగా సురేష్ ఠాకూర్ ప్రమాదవశాత్తు జారి కింద పడ్డాడు భూమిపై బోర్లా పడడంతో అతని నొసలు చాతిపై తీవ్ర గాయాలయ్యాయి వెంటనే అక్కడ ఉన్న అతని తమ్ముడు రాజేష్ ఠాకూర్ ఇతర కూలీలు దగ్గరకు వెళ్లి చూశారు 108 సమాచారం అందించడంతో అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి



యాచారం, మేజర్ న్యూస్ ( జనవరి 12): యాచారం మండల ప్రజలకు బి ఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి భోగ భాగ్యాల భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నంది వనపర్తి గ్రామం లోని తన నివాసంలో మేజర్ న్యూస్ తో మాట్లాడిన బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి... సంక్రాంతి సంబరాలు మండల ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ధాన్యం ఇంటికి వచ్చేవేళ రైతులకు కొత్త ఆశ చిగురించే సమయం సంక్రాంతిగా, కష్టపడిన సమయానికి ప్రతిఫలం భోగభాగ్యమని తెలిపారు. కొత్త ఆశలతో చిగురించిన సంవత్సరాన్ని కొత్త సంవత్సరంగా, సంక్రాంతి పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. రైతు కష్టం, రైతు ప్రతిఫలం సంక్రాంతి పండుగకు ప్రత్యేకత అని, రైతే రాజు, రైతు సంక్షేమమే సంబరమని, రైతు అతిపెద్ద పండుగ సంక్రాంతిగా అభివర్ణించారు. మండల ప్రజలకు, మండల రైతులకు, యువతి, యువకులకు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంది వనపర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




నాచారం, మేజర్‌న్యూస్ :రెడ్డి సంఘం నాచారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డిలు. రెడ్డి సంఘం నాచారం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, బిజేపీ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డిలు ఆదివారం నాడు జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతు అభివృద్ధి సంక్షేమం కోసం రెడ్డి కులస్తులందరూ ఐక్యంగా తమ వంతు కృషి చేయాలని తెలిపారు. రెడ్డిల ఐక్యత కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాచారం వ్యవస్థాపక అధ్యక్షులు పోగుల వెంకట రమణారెడ్డి, అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నమిలికొండ భూపాల్‌రెడ్డి, కోశాధికారి కీసర రాఘవేందర్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు రాగిరి మోహన్‌రెడ్డి, బెక్కరి రవీంద్రారెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అశ్వద్ధామరెడ్డి, జి.కృష్ణారెడ్డి, చింతకుంట వీర ప్రతాప్‌రెడ్డి, నందికొండ మధుసూధన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, విజయ్ భాస్కర్‌రెడ్డి, రాంరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రెడ్డి సంఘం యువజన కమిటి అధ్యక్షులు నమిలికొండ మధుసూదన్‌రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షులు మెట్టు ఉదయ్ కిరణ్‌రెడ్డి, మహిళా కమిటి అధ్యక్షురాలు బాలమ్మ గారి వరలక్ష్మిరెడ్డి, జ్యోతిరెడ్డి, వినోదరెడ్డిలతో పాటు రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుడి సందేశాలు

- ప్రపంచ ప్రజలకే స్ఫూర్తి దాయం
- బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత దేశ విశిష్టతను, సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన స్వామి వివేకానందుని సందేశాలు ప్రపంచానికే స్ఫూర్తి దాయకమని బిఎన్‌రె డ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో భారత ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పి దేశాన్ని ప్రపంచ పటంలో ముందు వరుసలో నిలిపేందుకు యువత ముందకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతిని పుస్కరించుకొని ఎన్జీఓస్‌కాలనీలోని వివేకానందుని విగ్రహానికి కార్పోరేటర్‌తో పాటు బిజెపి నాయకులు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.